

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 6, మే 2026 | 16 పేజీలు


# ధర్మపురి కేంద్రంగా రెక్కీ..!

## చాకచక్యంగా రూట్ మ్యాప్..?

## దుండగుల కోసం పోలీసుల వేట







2లో

కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ దోపిడీ ఉదంతం ఇప్పుడు పోలీసులకు సవాల్‌గా మారింది. అత్యంత ఖరీదైన ఆభరణాలను దోచుకెళ్లిన దుండగులు,సినీ ఫక్కీలో ప్లాన్ వేసి అమలు చేయడం గమనార్హం. దోపిడీ జరిగి రోజులు గడుస్తున్నా, నిందితుల ఆచూకీ మాత్రం ఇంకా లభ్యం కాలేదని విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది.

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త



2లో

### మోదీ సభను డైవర్ట్ చేసేందుకే

# సీబీఐ డ్రామాలు

రైతులను ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదు

రైతులను అరిగోస పెడతారా..?

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన విజయంతోపాటు ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగబోయే ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభపై జరుగుతున్న చర్చను దారి మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీఐ విచారణ పేరుతో డ్రామాలాడు తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు.



### జగిత్యాల జిల్లాలో

# ఏసీబీ దాడులు

జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ దాడులు

ఉదయం 11 గంటలకు కార్యాలయానికి రాక

కార్యాలయంలో పలు రికార్డులు కంప్యూటర్లు డాటా తనిఖీ

రాత్రి వరకు కొనసాగుతున్న తనికిలు

2లో

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లో మంగళవారం కరీంనగర్ ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి రికార్డులు కంప్యూటర్లు తనిఖీలు చేస్తున్నారు. కరీంనగర్ నుండి ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వ ర్యంలో ఏసీబీ అధికారులు ఉదయం 11 గంటలకు జగి త్యాల చేరుకొని జిల్లా కలెక్టర్ సముదాయంలోని జిల్లా సంక్షేమ అధికారి తనిఖీలు చేపట్టారు. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కథ నుండి ఇప్పటివరకు అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు.







# ధర్మపురి కేంద్రంగా రెక్కీ..!

## చాకచక్యంగా రూట్ మ్యాప్..?

## దుండగుల కోసం పోలీసుల వేట

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ దోపిడీ ఉదంతం ఇప్పుడు పోలీసులకు సవాల్‌గా మారింది. అత్యంత ఖరీదైన ఆభరణాలను దోచుకెళ్లిన దుండగులు,సినీ ఫక్కీలో ప్లాన్ వేసి అమలు చేయడం గమనార్హం. దోపిడీ జరిగి రోజులు గడుస్తున్నా, నిందితుల ఆచూకీ మాత్రం ఇంకా లభ్యం కాలేదనీ విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది.

### దోపిడీకి పక్కా స్కెచ్...?

దుండగులు జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతాన్ని ప్రధాన కేంద్రంగా ఎంచుకున్నట్లు సమాచారం.. దోపిడీకి కొన్ని రోజుల ముందే ఈ ప్రాంతంలో మకాం వేసి,కరీంనగర్ లోని జ్యువెలరీ షాపు పరిసరాలను, సెక్యూరిటీ వ్యవస్థను నిశితంగా గమనించినట్లు తెలుస్తోంది. నేరం చేసిన తర్వాత ఏ దారి గుండా వెళ్తే పోలీసులకు చిక్కకుండా తప్పించుకోవచ్చో ముందే స్కెచ్ వేసినట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.దోపిడీకి పాల్పడిన అనంతరం ధర్మపురి గోదావరి ప్రాంతంలో బైక్ తోపాటు హెల్మెట్ పడేసి వెళ్లినట్లు సమాచారం..అయితే అక్కడి నుంచి ఏ మార్గం ద్వారా వెళ్లారనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది... సీసీటీవీ కెమెరాలు లేని దారులు, అంతర్రాష్ట్ర రహదారులను వారి రూట్ మ్యాప్‌లో చేర్చుకున్నట్లు తెలుస్తోంది.

### అలసత్వం చూపించారా..?

కరీంనగర్ పీఎంజే జ్యువెలరీలో ఐదుగురు దుండగులు దోపిడీకి పాల్పడిన అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ వారిని జిల్లా సరిహద్దులు దాటకుండా పట్టుకోవడంలో



విఫలమయ్యారని ఆరోపణ వినిపిస్తున్నాయి..విశ్వసనీయ సమాచారం మేరకు కేవలం కొద్దిపాటి నిమిషాల వ్యవధిలోనే రామడుగు ప్రాంతం వరకు అడ్డదారుల వెంట దుండగులు తప్పించుకువెళ్ళినట్టు తెలుస్తుంది.ఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే అక్కడికి చేరుకున్న పోలీసులు, జిల్లా సరిహద్దులను మూసివేయడంలో అలసత్వం ప్రదర్శించారానే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అసలు నిఘా నేత్రాలు ఉన్నాయా లేక నిద్ర పోతున్నాయా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### రంగంలోకి ప్రత్యేక బృందాలు:

ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర,బీహార్ తోపాటు ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలు చేపట్టారు.వారి విచారణలో షాబుద్దీన్ ఈ గ్రూప్ కి నాయకత్వం వహించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం..ఐదుగురు దుండగులను త్వరితగతి నపట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది..ఈ విషయంపై వివరణ కోరేందుకు పోలీసులను, ఫోన్ లో సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందించలేదు...







## మోదీ సభను డైవర్ట్ చేసేందుకే

# సీబీఐ డ్రామాలు

## రైతులను ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదు

## రైతులను అరిగోస పెడతారా..?

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన విజయంతోపాటు ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగబోయే ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభపై జరుగుతున్న చర్చను దారి మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీఐ విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. రాష్ట్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో మండుటెండలో రైతులు అరిగోస పడుతున్నా, వడదెబ్బకు తాళలేక చచ్చిపోతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాలు, తరుగు పేరుతో పెద్ద ఎత్తున కటింగ్ చేస్తూ రైతులను దోచుకుంటున్నా, వడ్ల కొనుగోలు కోసం టోకెన్లు ఇవ్వడానికి కూడా దళారులు కమీషన్లు దండుకుంటుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు కొత్తపల్లి మండలం ఖాజీపూర్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు...తాలు, తరుగు పేరుతో బస్తాకు నాలుగైదు కేజీలు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో రైతు సగటున రూ.20 వేలకుపైగా నష్టపోయే దుస్థితి నెలకొందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రైతుల బాధలు తెలుసుకునేందుకు ఇయాళ ఖాజీపూర్ వడ్ల కొనుగోలు కేంద్రానికి వచ్చాను. రైతుల బాధలను కళ్లారా చూస్తున్నా. మండుటెండలో రోజుల తరబడి వాళ్లు వడ్లను విక్రయించేందుకు పడిగాపులు కాస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని విమర్శంచారు. రైతులను నట్టేట ముంచారు. చేతికి పంట వచ్చేదాకా ఒక టెన్షన్... చేతికొచ్చాక అమ్ముకోవడానికి పడిగాపులు కాయాలా. 90 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు వస్తే...ఇప్పటిదాకా 15 లక్షల మెట్రిక్ టన్నులే కొంటారా. కొనుగోలు కేంద్రాలవద్ద టోకెన్లు ఇవ్వడానికి కూడా కమీషన్లు దండుకుంటున్న దుర్మార్గులు. తాలు, తరుగు, తేమ పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోంది. ఫీజు రీయంబర్స్ మెంట్ కూడా ఇయ్యలేక ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తారా... కేంద్రం ఎస్టీ విద్యార్థుల రీయంబర్స్ మెంట్ కోసం నిధులు మంజూరు చేసినా వాడుకోలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ది. 6 గ్యారంటీలు అమలు చేయడానికి పైసల్లేవంటారు...ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇవ్వడానికి నిధుల్లేవంటారు. ఢిల్లీకి కప్పం కట్టడానికి, కేరళ ఎన్నికల కోసం ఖర్చు చేయడానికి వేల కోట్లు ఇస్తారు. రైతులు చచ్చిపోతుంటే కనీసం స్పందించాలనే సోయి కూడా లేదా... ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలి. తాలు, తరుగు, తేమ పేరుతో కటింగ్ లేకుండా వడ్లకు కనీస ధర చెల్లించాలి. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై ఎంక్వైరీ కమిషన్ నివేదిక ఇచ్చి ఏడాదిన్నర దాటినా ఎందుకు చర్యలు తీసుకోలేదు..?. కేసీఆర్ ను అరెస్ట్ చేసే దమ్ము మీకు లేదా,కేసీఆర్ తో ఇన్నాళ్లు బేరసారాలాడారా అని ఆరోపించారు. మా భుజంపై తుపాకీ పెట్టి కేసీఆర్ ను కాల్చాలనుకుంటున్నారా... కేసీఆర్ ను అరెస్ట్ చేయడం చేతగాదని ఒప్పుకుంటారా... రేవంత్ రెడ్డికి చేత కాదని ఒప్పుకుని కేంద్రానికి లేఖ రాస్తే సీబీఐ విచారణపై కేంద్రం స్పందిస్తుందన్నారు.



# జగిత్యాల జిల్లాలో ఏసీబీ దాడులు

## జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ దాడులు

## ఉదయం 11 గంటలకు కార్యాలయానికి రాక

## కార్యాలయంలో పలు రికార్డులు కంప్యూటర్ల డాటా తనిఖీ

## రాత్రి వరకు కొనసాగుతున్న తనికిలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో మంగళవారం కరీంనగర్ ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి రికార్డులు కంప్యూటర్లు తనిఖీలు చేస్తున్నారు. కరీంనగర్ నుండి ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు ఉదయం 11 గంటలకు జగిత్యాల చేరుకొని జిల్లా కలెక్టర్ సముదాయంలోని జిల్లా సంక్షేమ అధికారి తనిఖీలు చేపట్టారు. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కథ నుండి ఇప్పటివరకు అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు. సిబ్బందిని కార్యాలయంలో ఉంచి తలుపులు పెట్టి ఉదయం 11 నుంచి రాత్రి వరకు అన్ని రికార్డులు, కంప్యూటర్ల నుండి డాటా అధికారుల సెల్ఫోన్లోని సమాచారం మొత్తం సేకరిస్తున్నట్లు సమాచారం. శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో పలు అవినీతి అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని అందులో భాగంగానే రికార్డులతో పాటు అవసరమైతే సంబంధిత వ్యక్తులను విచారించడం నారు. రాత్రి వరకు ఎ సి బి అధికారులు తనిఖీలు చేస్తున్న దృశ్య పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ దాడులలో కరీంనగర్ రేంజ్ ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ ముగ్గురు సిఐలు ఆరుగురు సిబ్బంది పాల్గొన్నారు.



## మైనర్ బాలిక పై అత్యాచార యత్నం

## కేసులో నిందితునికి 20 సంవత్సరముల

# కఠిన కారాగార జైలు శిక్ష

### 15వేల రూపాయల జరిమాన

### బాధిత మైనర్ బాలికకు 3 లక్షల రూపాయలు పరిహారం

### కీలక తీర్పును వెలువరించిన ప్రధాన జిల్లా,సెషన్స్ కోర్టు పోక్సో,ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జ్ రత్న పద్మావతి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది చోటుచేసుకున్న మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది.2023లో నమోదైన ఈ కేసులో 60 ఏళ్ల సయ్యద్ అప్సర్ అనే వ్యక్తి నిందితుడిగా ఉన్నాడు.ఈ కేసును తీవ్రంగా పరిగణించిన అప్పటి డీఎస్పీ వెంకటస్వామి సమగ్ర దర్యాప్తు చేపట్టి,ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో పక్కా ఆధారాలను సమర్పించారు.కేసు విచారణలో భాగంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్,కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితుడిపై నేరం రుజువు కావడంతో,అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 15,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.వీటితో పాటు బాధితురాలికి 3 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.ఈ తీర్పుపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పందిస్తూ సమాజంలో అఘాయిత్యాలకు పాల్పడే వారు ఎవరైనా చట్టం నుండి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.పోలీసు యంత్రాంగం,ప్రాసిక్యూషన్ విభాగం పక్కా వ్యూహంతో సాక్ష్యాధారాలను సేకరించి,న్యాయ విచారణను వేగవంతం చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పీపీ బిట్ల నర్సయ్య,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ వెంకటస్వామి,అప్పటి ధర్మపురి ఎస్.ఐ దత్తాద్రి, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ వి.శ్రీధర్,సిఎంఎస్ కానిస్టేబుల్స్ డి. శ్రీధర్,కిరణ్ కుమార్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# కోరుట్ల వార్త

# భీమారం మండల కేంద్రంలో బీజేపీ ఘనంగా విజయ సంబరాలు

**భీమారం, ప్రభాతవార్త :**



ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాగంగా పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ.. భీమారం మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు మిన్నంటాయి. నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ జై బోలో భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బీజేపీ భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఇన్నాళ్లుగా కొనసాగిన అరాచక పరిపాలనకు ప్రజలు తమ ఓటుతో గట్టి తీర్పునిచ్చారని పేర్కొన్నారు. అక్కడ బీజేపీ సాధించిన విజయం సరికొత్త రాజకీయ మార్పుకు సంకేతమని అన్నారు. అలాగే అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో వరుస విజయాలు పార్టీ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని బలపరిచాయని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీకి ఆదరణ పెరుగుతోందని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కోకన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, ఏనుగుల లచ్చన్న, సీనియర్ నాయకులు సత్యనారాయణ, లింగం గౌడ్, గంగారెడ్డి, సాయి రెడ్డి, పల్లి వంశీ, దుంపేట తిరుపతి, జలపతి రెడ్డి, ముంజ రాజా గౌడ్ పాల్గొన్నారు. అలాగే గ్రామ శాఖ అధ్యక్షులు లింగారెడ్డి, రాజేశం, మధు కుమార్, మల్లేష్, మైదం శేఖర్, ఏలేటి సతీష్‌తో పాటు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా శాంతి సమావేశం

**కోరుట్ల, ప్రభాత వార్త**



బక్రీద్ పండగ సందర్బంగా కోరుట్ల సీఐ కే. లక్ష్మీ ్రనారాయణ ఆధ్వర్యంలో, కోరుట్ల, కథలాపూర్ , మేడిపల్లి ఎస్ఐఖిల ఆధ్వర్యంలో మూడు మండలాలకు చెందిన బిజెపి ముఖ్య కార్యకర్తలతో శాంతి కమిటీ సమావేశం మరియు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని అలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండడంలో మరియు శాంతి భద్రతలను పరిరక్షి ంచడంలో పోలీస్ వారికి సహకరించాలని, వారికి తెలిసిన ఏ విషయమైనా సంబంధిత పోలీస్ వారికి మాత్రమే ప్రత్యక్షంగా, పరోక్షంగా అనగా డయలు హండ్రెడ్ ద్వారా గాని లేదా ఫోన్ ద్వారా తెలియజేసి పోలీసు వారికి సహకరించాలి అంతేతప్ప , చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని, దాని ద్వారా జరిగే పరిణామాల గురించి నష్టాల గురించి తెలియజేస్తూ వారికి తగిన సలహాలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, రామచంద్రం, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడి చేసిన నలుగురికి రిమాండ్

**కోరుట్ల, ప్రభాత వార్త**



గత నెల ఏప్రిల్ 24వ తేదీన రాత్రి, కోరుట్లలోని న్యాయవాది గంగుల సత్యార్థ ప్రకాష్ మీద గుర్తుతెలియని దుండగులు దాడి చేశారని ఇచ్చిన దర్యాప్తు మీద కేసు నమోదు చేసి దర్యాప్తుల్లో భాగంగా ఈరోజు అట్టి దాడికి సంబంధించిన నలుగురు వ్యక్తులని గుర్తించి వారిని సంబంధిత కోర్టు ముందు హాజరు పరిచి , 14 రోజుల రిమాండ్ గురించి జైలుకు పంపడం జరిగిందని ఇట్టి రిమాండ్ కు తరలించిన వారి పేర్లు: 1. ఖైరీ లత. 2. అరికొప్పుల శేఖర్. 3. మాగాని మహేందర్. 4. కుంచపు వెంకటేష్!! ద్యని అనే వారు ఉన్నారని . మరియు మరొక ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు.. వారిని కూడా అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించబడుతుందని తదుపరి దర్యాప్తు కొనసాగించబడుతాయని కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి తెలిపారు.

## వరద కాలువ జనరేటర్ ఇరిగేషన్ కార్యాలయ నిర్మాణానికి నిధులు

### మంత్రికి కృతజ్ఞతలు తెల్పిన కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాత వార్త**

కోరుట్ల నియోజకవర్గం గుండా ప్రవహించే శ్రీరాంసాగర్ వరద కాలువ గేట్ల అత్యవసర నిర్వహణ కోసం డీజిల్ జనరేటర్కు 49 లక్షల రూపాయలు మెట్పల్లి ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయ నిర్మాణం కోసం 92 లక్షల రూపాయలు మంజూరయ్యాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతి పాదన మేరకు మంజూరు అయిన నిధులతో ఇరిగేషన్ కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలని అదేవిధంగా జనరేటర్ వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని మోడీ సభకు కార్యకర్తలు తరలి రావాలి

**.మేడిపల్లి :ప్రభాత వార్త**



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో ఈనెల 10వ తేదీన రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ ఉన్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడిపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ తెలిపారు. మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలకు సమావేశం నిర్వహించి మండలంలోని అన్ని గ్రామాల నుంచి అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున సభకు తీసుకువెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ కేతన్ దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ఎన్ రెడ్డి, ధర్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, దమ్మపేట సర్పంచ్ లక్ష్మీ ్రపతి, మండల నాయకులు హనుమాన్లు, బత్తుల రమేష్, మాజీ ఎంపిటిసి మేకల రాజు, మేదర్ శ్యామ్, హన్మంతా చారి, వడ్లగట్ట గణేష్, అదే రమేష్, బోయిని రఘు, నీలం గంగాధర్, చందా రమేష్, నరేందర్, ఇట్టే సత్యనారాయణ, సాయిరాం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అంబులెన్స్ కు దారేది

**మేడిపల్లి ::ప్రభాత వార్త**

మండలం నుండి కొండాపూర్ గ్రామానికి వెళ్లే ఈ రహదారి పరిస్థితి దారుణంగా మారింది. దేశాయిపేట నుండి మేడిపల్లి వరకు రహదారి విస్తరణ లొ మేడిపల్లి, కొండాపూర్ మినహా అన్ని గ్రామాల్లో రహదారులు ప్రయాణానికి అనుకూలంగా వున్నా, రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా.. రోడ్డు మాత్రం ఇరుకుగానే ఉండిపోయింది. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్‌లకు కూడా ఇక్కడ ప్రయాణం కష్టసాధ్యంగా మారుతోంది. మంగళవారం అత్యవసర పరిస్థితిలో ఓ పేషెంట్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న అంబులెన్స్ ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయింది. కాచారం గ్రామానికి చెందిన వ్యక్తి చెట్టుపై నుంచి పడిపోవడంతో అతన్ని తీసుకెళ్లేందుకు వచ్చిన అంబులెన్స్‌కు దారి లేక నిలిచిపోయింది. ఈ పరిస్థితిని గమనించిన దిశ రిపోర్టర్ నిలగిరి ప్రవీణ్ స్వయంగా ట్రాఫిక్‌ను క్లియర్ చేసి అంబులెన్స్‌కు మార్గం కల్పించడం, ఈ ఘటనతో సమస్య తీవ్రత స్పష్టమవుతోంది. కాగా ఈ రహదారి మీద ప్రయాణించే ప్రజలు ప్రతిరోజూ రైస్ మిల్లులకు వెళ్లే లారీలు, స్కూల్ బస్సులు ఇరుకైన రోడ్డు కారణంగా ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




## దాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తా రోఖో

**రామడుగు, ప్రభాతవార్త :**



కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యం తూకం వేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు మండలం లోని వెదిరా బస్టాండ్ వద్ద రైతులు రాస్తా రోఖో నిర్వహించారు. దాదాపు గంటపాటు రహదారిపై బైఠాయించిన రైతులు.. వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. దీంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఆందోళనకు పలు పార్టీల నాయకులు మద్దతు తెలుపుతూ.. రైతులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మార్వో, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని.. రైతులతో చర్చలు జరిపి వెంటనే కొనుగోలు చేపిస్తానని ఎమ్మార్వో రాజేశ్వరి హామీ ఇవ్వడంతో రాస్తా రోఖో ను విరమణ చేశారు ..

## మోడీ బహిరంగ సభకు కార్యకర్తలు తరలిరావాలి

**కథలాపూర్ ప్రభాతవార్త,**



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడు గ్రౌండ్ లో జరిగే మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ, ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు ముఖ్య నాయకులు గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేసి జనసమీకరణ చేయాలనీ సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, సీనియర్ నాయకులు గాందారి శ్రీనివాస్, పిడుగు ప్రతాప్ రెడ్డి, కల్లెడ ప్రసాద్, కిషోర్, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలి

**కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కళాశాల అధ్యాపకులు కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాలలో అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇండ్లలో కి వెళ్లి వారి తల్లి దండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయని ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులు నిరంతర పర్యవేక్షణలో నాణ్యమైన విద్యను బోధిస్తున్నారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ గౌసుర్ రెహమాన్, ఎన్ఎస్ ఎస్ పి ఓ గంగా ప్రసాద్ మరియు అధ్యాపకులు ఇమ్రాన్ఖాన్, శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం, రాజు, వంశీ, శిరీష్, సాదిక్ మరియు హబీబులు పాల్గొన్నారు

# సిఎంఆర్ డెలివరీ, త్రాగునీటి సమస్యలపై కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 05, ప్రభాతవార్త:

జిల్లాలో సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిఎంఆర్ డెలివరీ, త్రాగునీటి సరఫరాపై వేర్వేరుగా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

## సిఎంఆర్ డెలివరీలో అలసత్వం వద్దు

ముందుగా సిఎంఆర్ డెలివరీ ప్రక్రియపై జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. మిల్లర్ల వారీగా సిఎంఆర్ వివరాలను సమీక్షించిన ఆయన, డెలివరీలో వెనుకబడిన మిల్లర్లు ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అన్ని రైస్ మిల్లులలో రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణపై అధికారులు, మిల్లర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. సిఎంఆర్ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి మాట్లాడుతూ, ధాన్యపు సంచులు ఉంచడానికి తగిన గోదాములు, ఇతర ప్రదేశాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా ధాన్యపు సంచులను తరలించాలని, ఎట్టి



పరిస్థితుల్లోనూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి కొరత రాకుండా చర్యలు

అనంతరం త్రాగునీటి అంశంపై జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, వేసవిలో జిల్లాలో ఎవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ త్రాగునీటి కొరత రాకూడదని అన్నారు. గతంలో నీటి సమస్య ఏర్పడిన ప్రాంతాలను సంబంధిత శాఖల అధికారులు గుర్తించి, సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోజువారీ నీటి సరఫరాలో ఆటంకాలు ఎదురైతే వెంటనే సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# సిబ్బంది సమయ పాలన పాటించాలి

కలెక్టర్ హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 5, ప్రభాతవార్త :



ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ హరిత సూచించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని జిల్లా భూకొలతల అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

– కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి బోథ్ మే 5 ప్రభాతవార్త :



బోథ్ మండలం కనుగుట్ట గ్రామంలో అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా భరోసా ఇచ్చారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో పర్యటించి, అగ్నిప్రమాదంలో దగ్ధమైన జొన్న, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదం జరిగిన తీరును, పంట నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన తెలుసుకుని సానుభూతి వ్యక్తం చేశారు. పంట నష్టంపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, బాధిత రైతుల వివరాలతో నివేదిక సమర్పించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నివేదిక ఆధారంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విపత్తు సమయంలో రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, ఆర్డీఓ జగదీశ్వర్ రావ్, తహసీల్దార్ సుభాష్ చందర్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ వ్యవసాయ సాగుతో అధిక దిగుబడి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 5, ప్రభాతవార్త

వ్యవసాయ సాగులో శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి హాజరై చెన్నూరు నియోజకవర్గ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో శాస్త్రీయ పద్ధతులను తబలంబించడం ద్వారా అధిక దిగుబడి



సాధించవచ్చని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట సాగు చేయడం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి వ్యాపార, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని, ఒకే రకమైన పంట సాగు చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో రా రైస్ కు డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో రైతులు సన్న రకం వడ్ల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని, తక్కువ సాగునీటిని వినియోగించి అధిక దిగుబడి పొందే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి, సాగు విధానం, పంటల రకాలు ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ పంట సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# తెలంగాణలో సైతం కాషాయ జెండా ఎగరేస్తాం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి

మంథని ప్రభాతవార్త :



దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో జయకేతనం ఎగిరేసిందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్త తోటి మాట్లాడారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించిందని అస్సాం పుదుచ్చేరిలో రెండోసారి జయకేతనం ఎగరేసిందన్నారు. పశ్చిమ బెంగాల్లో వచ్చిన ఫలితాలే తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పునరావృతం అవుతుందని ఆయన తెలిపారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు గా ఓటమి చెందారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంథని ఎమ్మెల్యే ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పోలీసులతో పరిపాలన సాగిస్తున్నారని వీరికి కూడా తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పి ఓటమిపాలు చేస్తారని ఆయన అన్నారు. మూడు రాష్ట్రాల విజయంతో దేశవ్యాప్తంగా కాషాయ జెండా రెపరెపలాడుతుందని ఇదే ఉత్సాహంతో తెలంగాణలో బిజెపి కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ గెలుపు దేశ భవిష్యత్తుకు మరింత దోహద పడుతుందన్నారు.

# కాపులపల్లిలో పదవ తరగతి విజేతలకు సత్కారం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థుల కృషి గ్రామానికి గర్వకారణమని కాపులపల్లి ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ కొనియాడారు. పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించి ఉత్తీర్ణులైన ఐదుగురు విద్యార్థులకు ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మాన వేడుక మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలో సర్పంచ్ మల్లేష్ యాదవ్, పంచాయతీ సెక్రెటరీ సంధ్య పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన బోడ రామ్ చరణ్ (573), నల్లపు విష్ణు (557), సింగిరెడ్డి శ్రీనిధి (556), నల్లవెల్లి సాయిచరణ్ (542), బాలసాని ఆశ్రిత (501) లను గ్రామ పెద్దలు దాడి చంద్రమౌళి, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బోడ సతీష్ లతో కలిసి సన్మానించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో రాణించడం అభినందనీయమని, వీరు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు సభ్యుడు కుమార్ స్వామి, ఆరో వార్డు సభ్యురాలు ఉమా సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య మంగళవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు అవసరమైన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కూలీలు ఉదయం వేళల్లోనే పనులు పూర్తి చేసుకోవాలని, ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కోరారు. ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కారుకూరి సతీష్, సెక్రెటరీ బద్రి నాయక్ పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**మంథని రూరల్ ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వా విద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు భాగంగా మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు పంటల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ కుమార్ పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అధిక యూరియా వాడకంని తగ్గించాలి, అవసరానికి మించి పురుగుమందు వాడటం వల్ల జరిగే నష్టాలని రైతులకి క్షుణ్ణంగా వివరించారు. అలాగే విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన వివిధ వరి రకాల వంగడాల గురించి వివరించి వాటి యొక్క లాభాలను రైతులకి తెలియజేశారు. ఈ సమావేశంలో కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, మండల వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ దాసరి నవ్య, వ్యవసాయ విస్తారణ అధికారి ప్రవంతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# బండపల్లి, ఎన్గల్ గ్రామాల్లో టీబీ పరీక్షలు

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి , ఎన్గల్ గ్రామాల్లో టీబీ పరీక్షలు నిర్వహించారు, ప్రజా పాలన= ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చందుర్తి ప్రభుత్వ వైద్య సిబ్బంది మండలంలో పలు గ్రామాలలో టీబీ పరీక్షలను నిర్వహిస్తుంది, గ్రామాలలో టీబీని విముక్తి చేసేందుకు అనుమానం ఉన్నవారికి టీబీ నిర్ధారణ కోసం ఎక్స్రేలు తీశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు కటకం మల్లేశం, ఆసనపర్తి శోభారాణి సుధాకర్ వైద్యాధికారి వేణుమాధవ్, హెచ్ఈఓ ఆంజనేయులు, ఎం.ఎల్.హెచ్.పి నవ్య జ్యోతి, ఏఎన్ఎంలు వజ్ర, నందిని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఛైర్మన్ గా ఆళ్ల సుమన్ రెడ్డి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి సింగిల్ విండోలో ఛైర్మన్ డైరెక్టర్ల కాల పరిమితి గడిచిపోయి మూడు నెలలు గడవడంతో కొత్త కమిటీ ఏర్పడే వరకు పాత కమిటీని కొనసాగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా మంగళవారం ఛైర్మన్ గా ఆళ్ళ సుమన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోళ్ల రైతులకు ఇబ్బందులు కలుగకుండా వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ )బి.ఎస్ లత అన్నారు. మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్, బండ లింగాపూర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆర్డీవో నరసింహా రావు తో కలిసి మంగళవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తనిఖీ చేశారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కొను గోళ్లకు సంబంధించిన పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే తేమశాతం చూసే పద్ధతి, రిజిస్టర్లను, డాటా ఆన్లైన్ లను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నందున కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు, షేడ్ నెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, తూకాలు, లోడింగ్ లు ఉదయం, సాయంత్రం వేళల్లో చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మెట్‌పల్లి స్టేషన్‌లో తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల చేయాలి

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి పట్టణ పరిసర మండలాల ప్రజల సౌకర్యార్థం నాందేడు నుంచి తిరుచానూరు (తిరుపతి) వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలును మెట్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఆపాలని కోరుతూ మెట్‌పల్లి నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ సభ్యులు మంగళవారం మెట్ పల్లి రైల్వేస్టేషన్ మాస్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మామడ, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్, కమ్మర్పల్లి మండలాలకు చెందిన వేలాది మంది భక్తులు, ప్రయాణికులు తిరుపతికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మెట్‌పల్లి స్టేషన్‌లో ఈ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిపితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వివరించారు. ప్రస్తుతం సమీపంలోని స్టేషన్లకు వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల సమయం, ఖర్చు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి రైల్వే శాఖ తక్షణం స్పందించి మెట్‌పల్లి స్టేషన్‌లో ఈ రైలుకు స్టాప్ మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ అధ్యక్షులు తోకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గుంటుక సదాశివ్, ఉపాధ్యక్షులు మార్గం లింగారెడ్డి, కార్యదర్శి పొట్ట ప్రేమ్ దేశరాజు, సొరకంటి కిషన్, దేవలింగం, బొక్కెనపల్లి నాగరాజు, సుంకే అశోక్, జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, నాంపల్లి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటనల ఆదాయం మున్సిపాలిటీలకే మళ్లించాలి

**– ఆర్థిక సంఘం చైర్మన్‌కు మెట్‌పల్లి చైర్మన్ వినతి**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి , వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేస్తున్న వాణిజ్య ప్రకటనల (హోర్డింగ్స్, ఫ్లెక్సీలు) ద్వారా వచ్చే ఆదాయాన్ని నేరుగా మున్సిపల్ ఖాతాల్లోకి మళ్లించాలనే డిమాండ్‌ను ఈ సందర్భంగా వారు ముందుకు తెచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల పరిధిలో ప్రైవేట్ భవనాలు, ప్రధాన కూడళ్లలో భారీ ఎత్తున ప్రకటనల హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. వీటి ద్వారా ప్రతి సంవత్సరం గణనీయమైన ఆదాయం సమకూరుతున్నప్పటికీ, ప్రస్తుత విధానాల కారణంగా ఆ ఆదాయంలో మెజారిటీ భాగం ప్రైవేట్ కాంట్రాక్టర్లకే వెళ్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అన్ని రకాల వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం ఆయా స్థానిక సంస్థలకే చెందేలా ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని కోరారు. ఇలా చేయడం ద్వారా మున్సిపాలిటీలకు స్వయం ఆదాయ వనరులు పెరిగి, ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడటం తగ్గుతుందని చెప్పారు. అలాగే స్థానిక అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రకటనల వ్యవస్థలో పారదర్శకత కూడా మెరుగుపడుతుందని వివరించారు. కాబట్టి ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, ప్రకటనల ఆదాయం మున్సిపాలిటీలకే లభించేలా తగిన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం తరపున వినతి పత్రం అందించినట్లు తెలిపారు.

## కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల మెటుపల్లిలో సంబరాలు



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని జువ్వాడి భవన్ లో మంగళ వారం స్వీట్ ల పంపిణీ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈకార్య క్రమంలో జిల్లా సేవ దళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోతు శేఖర్, కొండ్ర అరుణ్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో పంట దగ్ధం



**మల్లాపూర్ ప్రభాతవార్త**

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో మంగళ వారం రోజున షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట దగ్ధం అయింది. దాంతో రైతు పండించిన పంటకు దగ్ధం అవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తంతో చేశారు. విద్యుత్ శాఖ నష్టపరియాల అందించాలని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు గుమ్ముల లత వేంపల్లి గ్రామానికి చెందిన సుమారు రెండు ఎకరాల భూమిలో పండించిన మొక్కజొన్న పంట సుమారు రెండు లక్షల నష్టం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ పరిశీలించి కరెంటుతో అర్థమైందని అన్నారు

## సింగిల్ విండో చైర్మన్‌గా ఎడవల్లి కొండల్ రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ గా తిరిగి ఎడవల్లి కొండాల్‌రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పాతపాలకవర్గాలే తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించాలని హైకోర్టు ఆదేశించడంతో అధికారులు పాత పాలకవర్గాలతో ప్రమాణస్వీకారాలు చేయించారు. ఇందులో భాగంగా సోమవారం హుజురాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గా ఎడవల్లి కొండాల్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. వారితోపాటు వైస్ చైర్మన్ గా ముద్రబోయిన శంకర్, సభ్యులుగా కోడూరు ప్రభాకర్ రెడ్డి దండ భాస్కర్ రెడ్డి, జి శ్రీనివాస్ వై సుజాత బి అనసూయ, పి ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, రవీందర్, లింగారావు, లోకిని సాయిలు, ఎం లక్ష్మారెడ్డిలు పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా నూతనంగా చైర్మన్ పదవిని అధిష్టించిన ఎడవల్లి కొండాల్ రెడ్డిని, పాలకవర్గాన్ని సింగిల్ విండో సీఈవో గోస్కుల వివేకానంద, మహేందర్ రెడ్డి, విజయ లు ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ ఉద్యోగుల భద్రత వారోత్సవాలు

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి సాయి అంజన్న ఫంక్షన్ హాలులో మంగళవారం స్థానిక సబ్ డివిజన్లో విద్యుత్ ఉద్యోగుల భద్రత వారోత్సవాలు హుజురాబాద్ డిఈ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో రౌతు వేణుగోపాల్ కొత్తపల్లి లైన్మెన్ గా విధులు నిర్వహించు కుంటూ, వేల ఇంద్రజాల ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో భద్రత వారోత్సవాల సందర్భంగా అద్భుతమైన మ్యాజిక్ ప్రదర్శన చేయగా, విద్యుత్ ఉద్యోగులు ఆశ్చర్య పోయారు. ఉద్యోగస్తులను డిఈ లక్ష్మారెడ్డి, లైన్ మెన్ వేణుగోపాల్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని పాలైన పంటలను పరిశీలన

**రైతులను ఓదార్చిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్...**

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** జమ్మికుంట మండలంలోని గోపాలపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని పాలు అయిన పంటలను జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పరిశీలించి నష్టపోయిన రైతులను ఓదార్చి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు భరోసా కల్పించారు. తక్షణమే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా నష్టపరిహారం అందే విధంగా చూస్తామని చెప్పి రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యవర్గ సమావేశం



ముస్తాబాద్ ప్రభాత వార్త:
ముస్తాబాద్ మండల కేంద్రములో బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి అధ్యక్షతన మండల స్థాయి విస్కృత సమావేశం మంగళవారంనిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి 7800 కోట్లకు పైగా విలువైన కీలక ప్రాజెక్టులను ప్రారంబించారని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లరపు సంతోష్ రెడ్డి, కోల కృష్ణ, దగ్గు నవీన్, గోపి, మహేశ్వరి, మండల ఉపధ్యక్షులు తిరుపతి, వ హేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## సమస్యలపై డిప్యూటీ సీఎంకు వినతి



గంభీరావుపేట, ప్రభాతవార్త
:గంభీరావుపేట మండల కేంద్రంలోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిఆర్ ఎస్ నాయకులు మంగళవారము డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో కాంప్రెస్ట్ బయో గ్యాస్ భూమి పూజ, జిల్లాస్థాయి అధికారుల సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం ను నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. లింగన్నపేట బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలని, గత ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్ వెడల్పు పూర్తి చేసి, మార్కెట్ సముదాయ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని, గత ప్రభుత్వం నిర్మించిన క్లస్టర్ హాస్పిటల్ ఓపెనింగ్ చేసి 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి గా మార్చాలని మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. అందుకు డిప్యూటీ సీఎం సమస్యలపై సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు చిలక ప్రశాంత్, మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## ఆలయంలో ప్రాంగణములో తాగునీటి సదుపాయం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ మదేలేశ్వర స్వామి ఆలయ ఆవరణలోనూతన బోర్ మోటర్ బిగించడం జరిగిందని సర్పంచ్ రాజు మంగళవారం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారముతో ప్రారంభించడం జరిగిందన్నారు. జాతర లో భక్తులకు మంచి నీటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు చేరాల వంశీకృష్ణ, కొట్టె ప్రమీల, అంతటి శ్రీకాంత్ గౌడ్, నాయకులు, పురోహితులు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం, మంత్రులకు కలెక్టర్ జిల్లా ఎస్పీల స్వాగతం

గం భీరావుపేట, ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారము డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తదితరులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం తోటలో కాంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్ కు మంత్రులతో కలిసి భూమి పూజ కు విచ్చేయగా హెలిపాడ్ దిగగానే డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ పాల్గొన్నారు

## కొలువుదీరిన సిరిసిల్ల ఫ్యాక్స్ పాలకవర్గం

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.




.సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బండి దేవదాస్ గౌడ్ మాట్లాడుతూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణ రెడ్డి, పాలకవర్గ సభ్యులు భైరి ప్రభాకర్, బండి దేవేందర్ యాదవ్, సత్తు వెంకట్ రెడ్డి, పన్యాల ప్రమీల, సీఈవో బుర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మొక్క జొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రైతు కష్టపడి పండించిన మొక్క జొన్న పంటను ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలనీ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు. బెజ్జంకి వెళ్తున్న క్రమములో మార్గ మధ్యలో కేశన్నపల్లె గ్రామ మొక్క జొన్న రైతులతో మాట్లాడారు. రైతులు గోదు వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాళ్ళ దిగుబడి మాత్రమే కొనుగోలు చేయడంతో మిగతావి దళారులకు అమ్ముకుని నష్టపోతున్నామని రైతులు వాపోయారు. పండించిన మొక్కజొన్న పంటను షరతులు లేకుండా కొనుగోలు చేయాలని రసమయి డిమాండ్ చేశారు

# సిరిసిల్ల వార్త



## రాష్ట్ర మంత్రులను కలిసిన మండల నాయకులు

ఇల్లంతకుంట, ప్రభాతవా



తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణని కలిశారు. జిల్లాలోని గంభీరావుపేట పర్యటనలో భాగంగా విచ్చేసిన మంత్రులకు పుష్ప గుచ్చం అందించి సత్కరించారు. మండలఅభివృద్ధి గూర్చి మంత్రులు ఆరాదీశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య, జిల్లా నాయకులు ఒగ్గు రమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్, మైనార్టీ అధ్యక్షులు జమాల్ పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణ సేవా మండల అధ్యక్షులుగా అశోక్



ఇల్లంతకుంట, ప్రభాతవార్త
ఇల్లంతకుంట మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా వందిళ్ళ అశోక్ మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వసుపునూటి రవిని సభ్యులు ఎన్నుకున్నారు. మండలములోని వెళ్జిపూర్ గ్రామానికి చెందిన నూతన అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ నాపై నమ్మకముతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సంఘ సభ్యుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## ప్రధాని సభను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త
ఈ నెల 10 వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లోజరిగే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు అనిల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రములో మంగళవారం ఆయన కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి బీజేపీ కార్యకర్తలు తరలి వచ్చేలా నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతలపల్లి తిరుపతిరెడ్డి, కూనబోయిన బాలరాజ్, పందగ లక్ష్మణ్, దూది సుధీర్, ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్, కార్యదర్శి ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కోశాధికారి పిల్లి గోపాల్, కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, పలుమారి రవి, జనగాం రాజు పాల్గొన్నారు



# ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తాం

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో మూడు నెలలకోసారి జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను కలెక్టర్ పర్యవేక్షించారు. జాబ్ మేళా నిర్వహణ తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది యువతీ,యువకులు వచ్చారు.. ఏ కంపెనీ అవకాశం కల్పించారు అని ఆరా తీశారు.. వసతుల కల్పన పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని జాబ్ మేళాలను ఏర్పాటు చేద్దామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ మేళాకు అనూహ్య స్పందన

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారుల



సమన్వయంతో జాబ్ మేళాను అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. హాజరైన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలర్లు, తాగునీటి వసతి కల్పించగా, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టి అభ్యర్థులకు ఉపశమనం కల్పించారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు కరీంనగర్‌కు చెందిన స్థానిక కంపెనీలు కూడా పాల్గొన్నాయి. ఐటీ, నాన్‌ఐటీ, హెల్త్‌కేర్, ఆర్గానిక్, డైరీ, అగ్రికల్చర్ తదితర రంగాలకు చెందిన సుమారు 90 కంపెనీలు నియామక ప్రక్రియను నిర్వహించాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి దాదాపు 3,000 మంది యువతీ యువకులు హాజరుకాగా, వారిలో 997 మంది వివిధ ఉద్యోగాలకు ప్రాథమికంగా ఎంపికయ్యారు. మరో 478 మందిని వివిధ కంపెనీలు తక్షణమే ఉద్యోగాలకు ఎంపిక చేయగా, త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం మొత్తం 95 స్టాల్స్ ఏర్పాటు చేయడమే కాకుండా, సందేహాలు నివృత్తి చేసేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మహేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజు, పీడీ మెప్మా స్వరూపరాణి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు : కలెక్టర్ చిత్ర మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామనిడిఎంఎసి చైర్ పర్సన్, జిల్లాకలెక్టర్ చిత్ర మిశ్రా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంనునిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార శాఖ జీవో నంబర్ 252, అనుబంధంగా ఉన్న మార్గదర్శకలను పాటిస్తూ అర్హులైన జర్నలిస్టులందరినీ గుర్తించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ప్రతి ఆన్లైన్ అప్లికేషన్ ను, క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు... అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరితగతిన కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలోఅసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, అక్రిడిటేషన్ కమిటీ మెంబర్లు గాండ్ల శ్రీనివాస్, రావుల సత్యనారాయణ, యాకయ్య, మహమ్మద్ అబ్దుల్ ఆషాద్, ప్రమోద్ కుమార్, శశిధర్, విజేందర్ రెడ్డి, రాధాకృష్ణ, జిల్లా సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# రబీ సీజన్లో ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

**-జిల్లా ఉద్యాన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి**

**-నియోజకవర్గస్థాయి రైతులకు అవగాహన**

మానకొండూర్, ప్రభాతవార్త: వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు గమనించాలని, కాలాన్ని బట్టి ఖరీఫ్ రబీ సీజన్లో మొక్కజొన్న కంది పెసర వంటి ప్రత్యామ్నాయ పంటలు రైతులు వేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మానకొండూరు మండలంలోని అన్నారం గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా రైతు ఉత్సవాల కార్యక్రమం మానకొండూరు, గన్నేరువరం, తిమ్మాపూర్, శంకరపట్నం మండలాల రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్ల తోటలు, పట్టుపరిశ్రమ సాగులో అధునాతన పద్ధతులపై రైతులకు శాస్త్రవేత్త రాంప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా



ఉద్యాన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు గమనించాలన్నారు. వరి తర్వాత మళ్లీ వరి పంట వేయడం వల్ల భూమి సారం తగ్గిపోతుందన్నారు. పంట కోతల తర్వాత మిగిలిన వ్యర్థాలను కాల్చడం వల్ల భూమిలోని పోషకాలు దెబ్బతింటాయని, వాటిని భూమిలోనే కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు పంటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొట్ల స్వరూప కిషన్, ప్రత్యేకాధికారి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి ్ర, డి.సి.ఓ. రామానుజ చార్యులు, ఆర్.ఏ.ఆర్.ఎస్. శాస్త్రవేత్త రాం్ర పసాద్ఏ.డి.ఏ, శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, దవ్వ శ్రీనివాస్ రెడ్డి, రవళి పాల్గొన్నారు..

# రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

**-మానకొండూరు తహశీల్దార్ విజయ్ కుమార్**

మానకొండూరు, ప్రభాతవార్త: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మానకొండూరు తాహ సిల్దార్ విజయ్ కుమార్ సెంటర్ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని దేవంపల్లి, పచ్చునూర్, రంగపేట, వెల్ది, అన్నారం, లక్ష్మీపూర్ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాహసిల్దార్ విజయ్ కుమార్ తనకి చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని సమస్యలపై రైతులను నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రైతులు పొందాలన్నారు. తాలు పేరుతో రైతుల పట్ల దోపిడీ చేస్తే సెంటర్ నిర్వాహకులపై చర్యలు తప్పవని సూచించారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తాహ సిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ది ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# మే 8,9,10న క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



లోక రక్షకుడైన యేసుక్రీస్తు బోధనలను, ఆయన చూపిన ప్రేమ, కనికరాన్ని చాటిచెప్పేందుకు మే 8, 9, 10 తేదీలలో భారీ ఎత్తున ఖ్రైస్తవ ఉజ్జీవ మహాసభలుఖి నిర్వహించనున్నట్లు రెవరెండ్ డాక్టర్ జాన్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ సెయింట్ మార్క్ చర్చిలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి, మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూవసుధైక కుటుంబం అనే నినాదంతో, కులమతాలకు అతీతంగా సర్వ మానవాళి సంక్షేమం కోరుతూ ఈ సభలు జరగనున్నాయనీ పేర్కొన్నారు. క్రీస్తులో జీవితం అనే అంశంపై ఉజ్జీవ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెంటినరీ వెస్లీ దేవాలయంలో మే 8న ఉదయం 10 గంటల నుంచి స్త్రీల ప్రత్యేక కూడిక అదేవిధంగా మే 9న యవ్వనస్తుల ప్రత్యేక కూడిక నిర్వహించనున్నట్లు తెలిపారు..మూడు రోజులు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుంచి కరీంనగర్ సెయింట్ మార్క్ చర్చి గ్రౌండ్ లో క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దక్షిణ ఇండియా సంఘము కరీంనగర్ అధ్యక్ష మండలంతో పాటు సిఎస్ఐ స్థానిక సంఘాల సహకారంతో మహాసభలు జరుగుతాయని వివరించారు. ఈ మహాసభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్ మీట్ లో రెవరెండ్ పాల్ కోమ్మాలు, రెవరెండ్ రెడ్డిమల్ల ప్రసాద్, రెవరెండ్ ప్రసాద్, ప్రచార కార్యదర్శి నాయిని సత్యం, పాస్టర్ తిమోతి జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తాంజనేయుడికి అభిషేకం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్ గ్రామంలోని భక్తాంజనేయుడి ఆలయంలో ఆంజనేయస్వామి మూలవిరాట్ కు మంగళవారం ఘనంగా అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు లక్ష్మణస్వామి, గురుస్వామి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారికి అభిషేకం చేశారు. హనుమాన్ దీక్షాపరులు రామనామ స్మరణ చేయగా అభిషేక పూజ అంగరంగ వైభవంగా సాగింది. స్వాములు వీర్ల మహేష్, పురంశెట్టి అనోహర్, సింగం శ్రీనివాస్, చౌదరి పరుశరాములు, భక్తులు పాల్గొన్నారు.

# భీమా క్లెయిమ్ అందజేత

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని పర్లపల్లి గ్రామా స్వామి వివేకానంద పురుషుల పొదుపు సహకార సంఘం సభ్యుడు ఇటీవల మరణించిన దయ్యాల ప్రశాంత్ నామినీ కి సమితి నుండి వచ్చిన అభయ విపత్సహాయం రూ.10,000/లు, సామూహిక భీమా క్లైమ్ రూ.70,000/లు పొదుపులు, బోనస్ మొత్తాలను మంగళవారం సమితి అధ్యక్షులు పడాల శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు సానగొండ పరశురాములు సంఘ కార్యాలయ ఆవరణ లో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు కామల్ల సంపత్ , సంఘ సభ్యులు, సంఘ గణకులు పాల్గొన్నారు.



## భాధ్యతలు స్వీకరించిన చైర్మన్...పాలక వర్గం

వీణవంక, ప్రభాత వార్త :



హైకోర్టు తీర్పుతో మంగళవారం తిరిగి పాత వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మావురపు భాస్కరరెడ్డి,పాలక వర్గం పదవి భాధ్యతలు స్వీకరించారు.గత డిసెంబర్ నెలలో వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గం పదవి కాలం పూర్తి కావడంతో,రైతులకు సేవలం దించేందుకు వారి స్థానములో ప్రత్యేకాదికారులను నిర్మించింది.సుమారు ఐదు నెలల కాలములో రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల పద్ధతి కాకుండా నామినేటెడ్ పద్ధతి లో కొనసాగిస్తామని సిద్ధమైన తరుణంలో పాత సహకార సంఘాల పాలక వర్గం హై కోర్టు ను ఆశ్రయించడంతో , హై కోర్టు నామినేటెడ్ పద్ధతి రద్దు పరచి ,ఎన్నికలు జరిగే వరకు పాత పాలక వర్గాలనే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.దీంతో ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు,సహకార సంఘాల అధికారులకు పాత పాలక వర్గాలను కొనసాగించాలని ఆదేశించింది.దీంతో విండో ముఖ్య నిర్వహణ అధికారి ప్రకాష్ రెడ్డి పాలక వర్గానికి నియామక పత్రాన్నిందించడముతో , తిరిగి కొలువు దీరారు.మాకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి,వ్యవసాయ మంత్రి నాగేశ్వర రావు,మంత్రి పొన్నం,నియోజక వర్గ ఇంఛార్జి ఒడితల ప్రణవ్ లకు పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపా రు.

## సొసైటీ పాలక వర్గాల గడువు పొడిగింపు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాత పాలక కమిటీల పదవి కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2025 ఫిబ్రవరి 14వరకు ఉన్న మేనేజింగ్ కమిటీలను ప్రస్తుతం శిది (పాత పాలక వర్గం) కమిటీలుగా కొనసాగించనుంది. ప్రభుత్వం సహకార ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకునే వరకు పాత కమిటీలు కొనసాగించాలని హైకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జమ్మికుంట సొసైటీ చైర్మన్ గా పొనగంటి సంపత్ మంగళవారం తిరిగి బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ తిరుపతి రావు, సొసైటీ డైరెక్టర్లు, మేనేజర్ పలువురు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర ఘనంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలో శంకర్ నందన గార్డెన్స్ నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రను మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో హిందూ సేవాసమితి, బ్రదర్స్ టీమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ హనుమాన్ వారి ఆశీర్వాదంతో జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ హనుమాన్ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు యువకులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై, హిందూ సేవాసమితి నాయకులు ఆకుల రాజేందర్, టంగుటూరి రాజ్ కుమార్, సంపెల్లి సంపత్ రావు, పొనగంటి రవి, హనుమాన్ మాల ధరించిన స్వాములు, హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు, యువకులు పలువురు వందలాది మంది పాల్గొన్నారు..



## నేడు సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన నివేదిక.

వీణవంక, ప్రభాత వార్త :

రైతు వేదికలో నేడు సహకార శాఖ ఆధ్వర్యములో 99 రోజుల ప్రణాళికలో భాగంగ ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం నిర్వహించ బడుతుందని,దీనికి మండలములో సహకార సంఘం సభ్యులు,రైతులు పాల్గొని విజయ వంతం చేయాలని వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్వహణ అధికారి ప్రకాష్ రెడ్డి మంగళ వారం తెలిపారు.

## జమ్మికుంటలో పలు వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణ పరిధిలోని 30వార్డులకు సంబంధించిన శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నవారిలో కొన్ని మార్పులు చేస్తూ, అన్ని వార్డులకు గాను జవాన్లను సవరిస్తూ, టీం వర్క్ చేస్తూ శానిటేషన్ విభాగంలో చేస్తున్నటువంటి టీమ్ వర్క్ పనులను 5,8,23 వార్డులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా మా పాలకవర్గం అందుబాటులో ఉంటామని, ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని, ప్రజలు కూడా మాకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ , కౌన్సిలర్స్ యట్ల సునీత అశోక్, కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రీయ పద్ధతులతో సాగు చేస్తే అధిక దిగుబడులు..

**ఆత్మ పిడి శత్రు నాయక్**



**జమ్మికుంట , హుజూరాబాద్, ప్రభాతవార్త:** రైతులకు శాస్త్రీయ పద్ధతులే శ్రీరామ రక్షా అని, శాస్త్రీయ విధానా లను అవ లంబించడం ద్వారా వ్యవసాయంలో అధిక లాభాలు గడించవచ్చని కరీంనగర్ జిల్లా ఆత్మ పిడి శత్రు నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం హుజూరాబాద్లోని ప్రతాప సాయి రెడ్డి గార్డెన్లో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్ ఫామ్ సాగును చేపట్టి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని కోరారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు కోసం ఎకరానికి రూ. 4,200 రాయితీ అందిస్తోందని ఉద్యాన అధికారిని బి. మంజువాణి స్పష్టం చేశారు. డ్రిప్ పరికరాలు, కూరగాయలు, పండ్లు, పసుపు, అరటి పంటలకు లభించే రాయితీల గురించి అధికారులు వివరించారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ గెలల కత్తిరింపు, మార్కెటింగ్ సౌకర్యాలపై తెలంగాణ ఆయిల్ ఫెడ్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాల సాగులో చేపట్టాల్సిన మెళకువలపై జమ్మికుంట కేవీకే శాస్త్రవేత్త జీ. వేణు రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నూతన పంటలను సాగు చేస్తున్న ఉత్తమ రైతులను అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ గూండా సునీత, ఆత్మ చైర్మన్ కొన్ని స్వామి, సెరికల్చర్ ఏడీ వెంకన్నతో పాటు హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






## జీతాలు రాక ఆశాల వర్కర్ల ఆందోళన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



మంగళవారం రెండు నెలలుగా జీతాలు అందడం లేదని ఆశ కార్యకర్తలు హుజూరాబాద్ మండలం చెల్పూర్ పిహెచ్సి ముందు నల్ల బ్యాడ్జీలతో ఆందోళన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలతోనే విధులు నిర్వహిస్తామని వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాల అందిస్తామని చెప్పినప్పటికి, ఆ మాట ఆచరణలో ఉండడం లేదన్నారు. మార్చి, ఏప్రిల్ నెల వేతనాలు నేటికి రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నామని, ఉన్న వేతనాలైనా సక్రమంగా రాకపోతే తమ కుటుంబాలు ఎలా గడుపుకోవాలో తెలియడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 18,000 రూపాయల వేతనం తమకు ఫిక్స్ గా నిర్ణయించాలని వారు కోరారు. 2021 నుండి పిఆర్సి డబ్బులు మంజూరు కాలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తమకు వేతనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు తాడూరి లత, నాయకురాలు ఏడుముళ్ల సుజాత, కాళేశ్వరం పుష్పలత, జంగా రమాదేవి, ఎండి. మదీన, ముషం విజయలక్ష్మి, కోరెపు సరోజ, రొంటాల రమ, శారద తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ ప్లేస్ మెంట్ లో 9 మంది విద్యార్థుల అర్హత

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అర్విత్ గ్రూప్ ఈకామర్స్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ లో 9 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శంకర్ అన్నారు. మంగళవారం కళాశాలలో ఈకామర్స్ సంస్థ అర్విత్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో చివరి సంవత్సర 136 మంది విద్యార్థులు పాల్గొనగా పి. ఆదర్శ రెడ్డి, శ్రీ దాస్యం లాస్య, సిహెచ్. అనుదీప్, గొంద అక్షిత్, సయ్యద్ జకారియా, కుశాల్ ఆలేటి, పి. హరిత, సాయి కార్తీక్, బి. అద్విక లు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో అర్విత్ గ్రూప్ చైర్మన్ నూర్ భాషా, మేనేజింగ్ డైరెక్టర్ పల్లవి, కళాశాల, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. విజయ లక్ష్మి, కో ఆర్డినేటర్ ఎన్. రఘు, సూపరిండెంట్ బాల బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో రైతు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మడిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏఈఓ తోట రాంప్రసాద్ రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు.నేల ఆరోగ్యాన్ని కాపాడుతామని రైతులతో ప్రతిజ్ఞ చేయించి, కొత్త మట్టి నమూనాలను సేకరించారు . ఏఈఓ తోటరాం ప్రసాద్ నేతృత్వంలో భూసార పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. దీనివల్ల సాగు ఖర్చులు తగ్గుతాయని ఆయన తెలిపారు.

# వడ్లు కొనుగోలు చేయాలని తహసిల్దార్ కు వినతి

చొప్పదండి,ప్రభాతవార్త:

జిల్లాలోని చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లను కొనుగోలు చేయాలని గుమ్ములాపూర్ గ్రామస్తులు మంగళవారం చొప్పదండి తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో గత 25 రోజుల క్రితం వడ్ల కొనుగోలు కేంద్రాలైన ఐకెపి, సహకార సంఘం, నాబార్డ్ నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ, 25 రోజుల గడుస్తున్న ఇంతవరకు కొనుగోలు చేయటం లేదంటూ గ్రామస్తులు ఆరోపించారు. రోజుకు ఒక లారీ వడ్లు కొనుగోలు చేయడం



లేదు, ఎందుకు కొనుగోలు చేస్తలేరు అని అడిగితే రైస్ మిల్లులను దూరంగా అలాట్మెంట్ చేయడంతో రవాణా ఇబ్బందిగా ఏర్పడుతుందని సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. అందుకే కొనుగోలు చేయడం ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ కొనుగోలు చేయాలి కానీ బి గ్రేడ్ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భక్తుల లక్ష్మీనారాయణ, విలాసాగర్ అంజయ్య, సత్యనారాయణ రెడ్డి, కాస వేణి శంకర్, లక్ష్మారెడ్డి, సాగర్ రెడ్డి, మల్లయ్య, అశోక్ రావు, అంజయ్య, వెంకటేష్, రామయ్య తోపాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలంలోని రామన్నపేట విద్యుత్ సెక్షన్ లోని రాంపూర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో ఈనెల 6బుధ వారం ఉదయం 06:30 గంటల నుండి 11:00 గంటల వరకు 33కే వీ తిరుమలాపూర్ ఫీడర్ చెట్ల కొమ్మలు తొలగించు పనులు నిర్వహిస్తున్నందున రాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలో గల రాంపూర్, ఓబులాపూర్, ఒడ్డెర కాలనీ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని రామన్నపేట ఏఈ ఆకునూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు, విద్యుత్ సరఫరాలో జరిగే అంతరానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు,

## పంటల మార్పిడి పై అవగాహన పెంపొందించిన అధికారులు

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతు వారోత్సవాల్లో భాగంగా రైతు వేదికలలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సమావేశంలో భాగంగా శాస్త్రవేత్త విజయభాస్కర్, సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు సంపత్ లో పాల్గొని రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ మేరకు సమగ్ర ఎరువుల యజమాన్యం, పంట మార్పిడిలో పప్పు దినుసులు, యాసంగి దుక్కులు గూర్చి పూర్తిస్థాయిలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంచాల శ్రీనివాస్ తో పాటు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

### ఉద్యాన అధికార రోహిత్

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా రెండవ రోజు చొప్పదండి డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి మండల రైతులకు ఉద్యాన పంటల సాగుఆయిల్ ఫామ్ విస్తీర్ణ పెంపుదల ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సులలో రైతులకు ఉద్యాన శాఖ అధికారి రోహిత్ వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. మూడు మండలాల ఉద్యాన అభ్యుదయ రైతులకు సన్మానం చేశారు. రైతులు వారి స్వీయ అనుభవాలు, వారి పంటల విధానం, ప్రభుత్వ ప్రోత్సాహం లను రైతులకు వివరించారు. చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ఏ డి ఏ ప్రియదర్శిని, ఆర్ వి కె సైంటిస్ట్ హరికృష్ణ, ఏవో మమతారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## మద్దుట్లలో ప్రజా పాలన సాంస్కృతిక ప్రదర్శన

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజలకు వివిధ అంశాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు,ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, గ్రామ అభివృద్ధి నీటి వినియోగం చెట్ల సంరక్షణ, డ్రగ్స్ గంజాయి నిర్మూ లన, ప్రజాపాలన పథకాల ప్రజల సద్వినియోగం, ఎండల తీవ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి, ఉప సర్పంచ్ రాజు, నాయకులు మధుసూదన్ రావు, కరబూజ చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

## పోతారం సింగిల్ విండోలో బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం

మల్యాల/ ప్రభాతవార్త



కోర్టు ఆదేశాల మేరకు మండలంలోని పోతారం సింగిల్ విండో పాలకవర్గం సోమవారం బాధ్యతలు చేపట్టింది, ఈ సందర్భంగా గత పాలకవర్గం చైర్మన్ అయి నేనీ సాగర రావు, ఉపాధ్యక్షులు ఏలేటి కిషన్ రెడ్డి, డైరెక్టర్లుగా అయినని మల్లాలరావు, రాస మల్ల గంగమ్మ, బైరి మల్లేశం పారేపల్లి ప్రతాపరెడ్డి నిమ్మ గణేష్ దాసరి మల్లయ్య ,నల్ల తిరుపతిరెడ్డి, గడ్డం రాద,బద్దం కిషన్ రెడ్డి, గుర్రం శంకరయ్య లు ఈ సందర్భంగా బాధ్యతలను తిరిగి చేపట్టారు, కాగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం కు మల్యాల మాజీ జెడ్పిటిసి కొండపలక రామ్మోహన్రావు మాజీ ఎంపిటిసి ఆర గంగాధర్ లు శుభాకాంక్షలు తెలిపారు, సింగిల్ విండో సీఈవో కంఠం గంగాధర్ పాల్గొన్నారు,

## సింగిల్విండో చైర్మన్ గా వీర్ల వెంకటేశ్వరరావు బాధ్యతలు

రామడుగు,ప్రభాతవార్త :



రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్గా వీర్ల వెంకటేశ్వరరావు మంగళవారం నాడు బాధ్యతలు చేపట్టారు. పాలకవర్గం,కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీర్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా, సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా హనుమాన్ దీక్షపరుల నగర సంకీర్తన

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలో మంగళవారం హనుమాన్ దీక్షాపరులు నగర సంకీర్తనను నిర్వహించారు. పల్లకిలో హనుమాన్ చిత్రపటాన్ని ఉంచి, పల్లకిని మోస్తూ పట్టణంలోని పురవీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు భజన పాటలను పాడుతూ, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ శోభయాత్రను వైభవంగా కొనసాగించారు. పట్టణంలోని పలు ఇళ్ల నుండి మహిళలు బయటకు వచ్చి పూజలు చేశారు. పట్టణంలోని పురాతన హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై మంచినీళ్ళ బావి వద్దగల హనుమాన్ దేవాలయం మీదుగా రాంనగర్ హనుమాన్ దేవాలయం నుండి భక్త మార్కండేయ దేవాలయం దర్శనం అనంతరం విజయనగరం హనుమాన్ దేవాలయం దర్శనాలు చేసుకొని, సాయిబాబా ఆలయం లో పూజలు చేసి, అయ్యప్ప ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజన్నల రాజు, గుర్రం సుజిత్ రెడ్డి, తాడూరి శివకృష్ణ తో పాటు పెద్ద ఎత్తున హనుమాన్ మాలాదరణ స్వాములు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకులు పరామర్శ

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన పొన్నం నాగరాజు, మానాల గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ మేడిపల్లి రాజయ్య తల్లి బుచ్చవ్వ మృతి చెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ లు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు,, కార్యక్రమంలో నాయకులు జనగం శ్రీనివాస్, సాగర రావు, బద్దం తిరుపతిరెడ్డి, గడ్డం రాజేశం, దొంతర వేణి శేఖర్, తాటిపాముల రాజేందర్ , దశరథం, కాలి కంటి స్వామి, గుడిసె రవి, అరుణ్, సలీం, చందు, రమేష్ పాల్గొన్నారు,

## టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం సైనికుల్లా పనిచేయాలి

### టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కవిత

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ రక్షణ సేన పటిష్టతకై గ్రామీణ ప్రాంతాల్లో యువత, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి జన్మదినం పురస్కరించుకొని జిల్లా జాగ్రత నేతలు మంగళవారం కల్వకుంట్ల కవితను కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిని కవిత ఘనంగా సన్మానించి సత్కరించారు. తిరుపతికి కవిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన యావత్ తెలంగాణ ప్రజలకు రక్షణగా ఉంటుందని, కార్యకర్తలు తెలంగాణ ప్రజలకు రక్షణ కవచంగా ఉండి వారిని ఎల్లవేళలా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు పిట్టల సత్యం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ముగిసిన వేములవాడ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

కో ఆప్షన్ సభ్యులుగా కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ, తుమ్మ జ్యోతి

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిసింది. నాలుగు కోఆప్షన్ సభ్యుల స్థానాల భర్తీ కోసం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో కోఆప్షన్ సభ్యులుగా కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలను మునిసిపల్ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికలు ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావడంతో, నూతనంగా ఎన్నికైన నలుగురు సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. పట్టణ ప్రగతిలో కోఆప్షన్ సభ్యుల బాధ్యత ఎంతో కీలకమని, స్థానిక అభివృద్ధిలో వారు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఎన్నికల అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో కౌన్సిలర్లు నూతన సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ, వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఈ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంపూర్ణ సహకారం అందించిన కౌన్సిలర్లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం తీసుకునే ప్రతి నిర్ణయం పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు తమ అనుభవాన్ని, పట్టణ సమస్యలపై ఉన్న అవగాహనను, మరియు విలువైన సూచనలను ఎప్పటికప్పుడు పాలకవర్గంతో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ కమిషనర్ సంపత్ కుమార్ మేనేజర్ సంపత్ రెడ్డి తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు





## ఎన్నికల ఫలితాలతో ఉత్సాహంలో బీజేపీ కార్యకర్తలు

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన సందర్భంగా వేములవాడ రూరల్ బీజేపీ శ్రేణులు కోరుట్ల బస్టాండ్ వద్ద పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుతూ ఉత్సాహంగా విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచానికి మార్గదర్శకంగా ఎదుగుతున్న తీరు ప్రజలను ఆకర్షించిందని, అందుకే బీజేపీకి మద్దతుగా ప్రజలు తీర్పునిచ్చారని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో నియంతృత్వ ధోరణిలో సాగిన పాలనకు ప్రజలు గట్టి సందేశం ఇచ్చారని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి రహిత పాలనతో పాటు పేదల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అన్ని వర్గాల అభ్యున్నతికి పార్టీ చేస్తున్న కృషికి ఈ ఫలితాలే నిదర్శనమని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా నిస్వార్థ సేవా భావంతో నరేంద్ర మోడీ నేతృత్వంలో స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేస్తున్న ఈ సమయంలో ఈ విజయం మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శులు వనపర్తి పరశురాము, తోట శేఖర్, మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శులు మంద రాజేందర్, గుమ్మడి శ్రీనివాస్, సర్పంచులు సండేసారి మల్లికార్జున్, జంకె మధు, ఉప సర్పంచులు గుంటి వంశీకృష్ణ, దానే తిరుపతి, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నందగిరి రాహుల్ గౌడ్, బండ గోపాల్, సింగరావేణి హరీష్, కల్లెడ్ల నరేష్, సాగర్ల నరేష్, సార నర్సయ్య, ఆవునూరి తిరుపతి, సామోజి గౌతమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పంట మార్పిడితోనే అధిక దిగుబడులు

మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు



**చందుర్తి ప్రభాతవార్త:** పంట మార్పిడితోనే అధిక దిగుబడులు సాధించడంతోపాటు సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మధుకర్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ రైతు వేదికలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు –అన్నదాతల అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకంతో సాగు ఖర్చులు తగ్గించడం తో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడడం జరుగుతుందన్నారు. సేంద్రియ పద్ధతుల పాటించి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించలన్నారు. అవసరం మేరకు రసాయనాలు వినియోగించి, ప్రకృతిని రక్షించలన్నారు. వానకాలం సీజన్ లో వరి సాగు చేసే రైతులు తప్పనిసరిగా సన్న రకాలు సాగు చేయాలని, ప్రభుత్వం అందించే బోనస్ లబ్ధి పొందాలన్నారు. ఆయిల్ పామ్ సాగు వైపు మల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది మనీషా శ్రీనివాసరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మధు, ఏ ఈ ఓ శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందుజేత

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన కర్నాల అంజయ్య సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసినట్లు సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ భాషా తెలిపారు. గత సంవత్సరం ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడగా కాలు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం రూ.60 వేల సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును అందజేశామన్నారు. ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కార్యదర్శి నందు గౌడ్, సంజీవ్, దినాకర్, దేవయ్య, పోచయ్యలు పాల్గొన్నారు.

## రాజన్న కోడెలకు పశుగ్రాశం అందజేత

**ప్రభాతవార్త కోనరావుపేట:** కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్ కర్రెడ్ల రమేష్ రెడ్డి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెలకు పశుగ్రాసాన్ని మంగళవారం అందజే శారు. తన సొంత ఖర్చు తో పశుగ్రాసాన్ని ట్రాక్టర్ ద్వారా వేములవాడ తర లించి ఆలయ అధికారు లకు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గోవులను రక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత గోసంరక్షణ రైతుకు మనగడ సమాజ సేవలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.



## హమాలీలకు ఒకే ధర నిర్ణయించాలి



**చందుర్తి / ప్రభాతవార్త** చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని హమాలీలకు చెల్లించే కూలి రేటు ఒకే రకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య మంగళవారం తాహాసిల్దార్ భూపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెంటయ్య మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో హమాలీలకు చెల్లించే కూలీ ధరలు వ్యత్యాసం ఉన్నాయన్నారు. కొన్ని గ్రామాల్లో హమాలీలు కూలి తక్కువ తీసుకుంటే, మరికొన్ని గ్రామాల్లో ఎక్కువ ధర వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చందుర్తి మండల కేంద్రంలో కొందరు దళారి అవతారం ఎత్తి బీహార్ నుండి హమాలి కూలీలను తెప్పించి హమాలీలకు రూపాయలు 35 నుండి 38 చెల్లిస్తూ రైతుల నుండి రూపాయలు రూపాయలు 40 నుండి 55 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో హమాలీ కూలీలకు, రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. హమాలీలకు రైతుల మధ్య దళారులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం నాయకులు మర్రి రాజు, నల్మాస్ రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, లక్కర్సు మరి రాములు, గొల్లపల్లి హరిబాబు, మర్రి భూమయ్య, లక్కర్సు మహేష్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.




## మద్యం అమ్మితే రూ.20 వేలు జరిమానా

మద్యం రహిత గ్రామంగా కొలనూర్

సంపూర్ణ మద్యపాన నిషేధానికి జీపి తీర్మానం

ఈ నెల 10 వ తేదీ నుంచి అమలు

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామపంచాయితీ పరిధిలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇటీవల జరిగిన సాధారణ పాలకవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా, ఈ నెల 10 నుంచి అమల్లోకి వస్తుందని తీర్మానించారు. గ్రామంలో మద్యపానం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడం, యువతను మంచి దారిలో నడిపించడం లక్ష్యంగా ఈ చర్య చేపట్టారు. ఈ నిషేధాన్ని అమలు చేయడానికి గ్రామపంచాయితీ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అనధికారిక విక్రయాలను అరికట్టేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక దృష్టి సారించింది. బెల్ట్ షాపులు గానీ, ఇతర మార్గాల్లో గానీ మద్యం విక్రయించిన వారిపై రూ.20 వేలు జరిమానా విధించనున్నారు. అదే సమయంలో, అలాంటి అక్రమ విక్రయాలపై సమాచారం ఇచ్చిన వారికి రూ.5 వేలు ప్రోత్సాహకం అందించనున్నట్లు ప్రకటించారు. మద్యం తీసుకోవడం వల్ల కలిగే అనార్థాలపై ప్రజలను కూడా చైతన్యం చేసేందుకు గ్రామ పంచాయతీ అవగాహన కార్యక్రమాలు చేపట్టనుంది. గ్రామస్తుల ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. "మద్యం రహిత గ్రామం" దిశగా కొలనూర్ తీసుకున్న ఈ అడుగు సామాజిక మార్పుకు దారితీస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. జిల్లాలో నిత్య జనగణమనను ప్రారంభించిన తొలి గ్రామంగా కూడా కొలనూరు ఇప్పటికే ప్రత్యేకతను సంతరించుకుంది.



సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలనే నిర్ణయం గ్రామ ప్రజల సమగ్ర అభిప్రాయం మేరకు తీసుకున్నది. గ్రామంలో మద్యం వినియోగం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, పిల్లలపై దీని ప్రభావం తీవ్రంగా పడుతున్నది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో శాంతి, ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం కోసం మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానించాం. ఇది కేవలం నిషేధం మాత్రమే కాదు . గ్రామ భవిష్యత్తు కోసం తీసుకున్న సామూహిక బాధ్యత. –జలగం అరవింద రావు, సర్పంచ్

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆరోగ్య కేంద్రం ముందు నిరసన

**ప్రభాతవార్త కోనరావుపేట:** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ప్రాథమిక వైద్యశాల వద్ద ఆశా వర్కర్లు నిరసన వ్యక్త చేశారు. అనంతరం డాక్టర్ సురేష్ కు వినతి పత్రం అందజేశారు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేపడతామని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు శ్రమకు తగ్గ వేతనం అందడం లేదని పెండింగ్ లో ఉన్న వేతనాలు అందించాలని ప్రతినెల 1వ తేదీలకు పారితోషకం అందజేయాలని నెలకు 18 వేల కనీస వేతనం అందజేయాలని కేంద్ర ప్రభుత్వం అందజేస్తానన్న 1500 పెన్షన్ వెంటనే అమలు చేయాలని గతంలో ఎన్నికల డ్యూటీ పల్స్ పోలియో డ్యూటీ ఇతర డ్యూటీలకు కనీసం వేతనం అందజేయాలని వెంటనే అందజేయాలని ఏఎన్ఎం జిఎన్ఎమ్ చేసిన ఆశ వర్కర్లకు ప్రమోషన్ అందియాలని గతంలో ప్రభుత్వం ఆశ వర్కర్లకు 50 లక్షల ప్రమాద బీమా అందజేస్తానన్నారని ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు వరలక్ష్మి జమున అనురాధ కరుణ తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని ప్రభాతవార్త:**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగపురి ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కేంద్రానికి వచ్చిన పంట పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా అయన మాట్లా డుతూ తేమ ఉన్న పంటను వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు త్వరిత గతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. కేంద్రంలో అవసరమైన తార్పా లిన్‌లు సిద్ధంగా ఉం చాలని, గన్నీ బ్యాగుల సరఫరాను ఎప్పటి కప్పుడు పర్య వేక్షించాలని అధి కారులను ఆదేశించారు. వేడి గాలుల పరిస్థితిని దృష్టిలో ఉంచు కుని కేంద్రంలో అవసరమైన సదు పాయాలు కల్పించాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రవాణా వాహనాలు, హమాలీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏ డి ఏ అంజని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకులలో భద్రత చర్యలు చేపట్టాలి

### సీసీ కెమెరాల పనితీరు తనిఖీలు

### మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్

**రామగిరి ప్రభాతవార్త:**



బ్యాంకులలో భద్రత చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ బ్యాంకు అధికారులకు సూచించారు. మంగళవారం రామగిరి మండలంలోని పలు బ్యాంక్ లను రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. బ్యాంకులలో అలారం సిస్టం, సీసీ కెమెరాల పనితీరు, సెక్యూరిటీ గార్డ్స్ ఇతర భద్రత ఏర్పాట్లు,ఏటీఎం సెంటర్ లలో అలారం సిస్టమ్, సీసీ కెమెరాల పని తీరు, ఇతర భద్రత విషయాలపై పరిశీలన చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ బ్యాంకుల రక్షణ కోసం సీసీ కెమెరాలు నిత్యం పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లాకర్, అలారమ్ సిస్టమ్‌లు తప్పనిసరిగా పనిచేయాలన్నారు. ప్రజల డబ్బులకు భద్రత కల్పించేవి బ్యాంకులని దీన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాంకు మరియు ఏటీఎం సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన బంగారం దుకాణం దోపిడీ ఘటనను ఉదాహరణగా తీసుకుని, ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. మీ సమాచారం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు... ఒక నేరాన్ని అడ్డుకోవచ్చు. మీ సహకారం సురక్షిత సమాజానికి మా బలం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు జన్మదిన వేడుకలను రామగిరి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్ , మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,బర్ల శ్రీనివాస్, దాసరి శివ, ఏఎంసీ డైరెక్టర్లు, సిద్ధం మురళీకృష్ణ,గుగ్లోత్ ప్రవీణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోతుక్కూరి అవినాష్ గౌడ్, శ్రీకాంత్,కెక్కర్ల స్వరూప తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులు లేబర్ కార్డుని సద్వినియోగం చేసుకోవాలి

### మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్

**ముత్తారం, ప్రభాతవార్త:** కార్మికులు లేబర్ కార్డుని సద్వినియోగం చేసుకోవాలని మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్ సూచించారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు ఆధ్వర్యంలో ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి లేబర్ కార్డు రెన్యువల్ క్రమం తప్పకుండా చేసుకోవాలని సూచించారు. సమస్యలు ఉన్న కార్మికులు కార్యాలయానికి వచ్చి సంప్రదిస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొలాని కుమార స్వామి, ఒడేడు గ్రామ అధ్య క్షులు మోతుక్కూరు నర్సయ్య, కలవేన గరుడా చలం, గాడిచర్ల రమేష్, ఆఫీసు అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.



## మంథని డివిజన్ టీఎన్జీఓ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షునిగా నూకల శంకర్

**మంథని ప్రభాతవార్త :**



మంథని డివిజన్ టీఎన్జీవో నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. మంథని లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మం గళవారం జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎనుకు న్నారు. మంథని డివిజన్ టీఎన్జీవో అధ్యక్షునిగా నూకల శంకర్ ( జీ పీ ఓ),, కార్యదర్శిగా నడిపల్లి పవన్ కుమార్ (పంచాయత్ సెక్రటరీ) , కోశాధికారిగా ఎడవల్లి అనిల్ రెడ్డి(ఆర్ ఐ) , మిగతా హోదాలలో అరవింద్(ఏ ఇ ఓ), జీవన్ (వార్డెన్), రాజశేఖర చారి ( సర్వేయర్), అరుణ (ఎస్ ఏ), రాములు, పోషం, బాబా, మహిత, రాజేష్, రాజు, మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్, రాకేష్, శ్రీ సాయి వంశీ కృష్ణ, రాజయ్య, శ్యామ్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ గారు మాట్లాడుతూ టిఎన్జీఓ మంథని శాఖ ఏకగ్రీవంగా ఎన్నికవడం సంతోషంగా ఉందని, ఉద్యోగులు సంఘాలకు బాసటగా నిలవాలని, టిఎన్జీఓ సంఘం ప్రతి ఉద్యోగి పట్ల బాధ్యతగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని, ఎన్నికైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. మంథని అధ్యక్షులుగా ఎన్నికైన నూకల శంకర్ మాట్లాడుతూ మంథని శాఖ పరిధిలోని ఏ ఉద్యోగి సమస్యతో వచ్చినా భాధ్యత తీసుకుంటా అని , తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించే ప్రయత్నం తన సాయశక్తుల చేస్తానని తెలిపారు. జిల్లా సంఘం నాయకులు సందీప్ రెడ్డి, పవన్ కుమార్, ప్రేమ్ సాగర్, సాదిక్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం రామక్రిష్టాపూర్ (ఇప్పల్లపల్లి) గ్రామానికి చెందిన తూముల లింగమ్మ, ఉప్పు లచ్చయ్య, తూండ్ల సుమతి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, నాయకులు నాంసాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఉప్పు సుగుణ శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్ తదితరులున్నారు.

మంథని వార్త

## కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తేవాలి

### జాయింట్ కలెక్టర్ దాసరి వేణు

**రామగిరి ప్రభాతవార్త:**



రైతులు వరి కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ దాసరి వేణు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వేణు మాట్లాడుతూ రైతులు ... ప్రతి రైతు వారి ధాన్యాన్ని శుభ్ర పరిచే యంత్రం ద్వారా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా తాలూ తప్ప ఉండడంతో రైస్ మిల్లర్లు అభ్యంతరం చెప్తున్నారని దీంతో కొనుగోలులో జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి రైతు వరి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ముందే ధాన్యాన్ని శుభ్రం చేసి తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే త్వరితగతిన కాంటచేయాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జెసి అన్నారు. ధాన్యం శుభ్రంగా ఉన్న వారికే బార్ధాన్లు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఐకెపి ఎపిఎం పద్మ, ఆర్ ఐ స్రవంతి, ఐ కె పి, సి సి బిక్షపతి, తోపాటు మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## పంట మార్పిడి పంటలపై రైతులకు అవగాహన -ఏఓ నవ్య

**మంథని రూరల్ ప్రభాతవార్త :**

పంట మార్పిడి పంటల పైన ఎరువుల వాడకం పట్ల రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంథని వ్యవసాయ శాఖ ఏవో డాక్టర్ నవ్య తెలిపారు. మంగళవారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన రైతు అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి రైతు భూసార పరీక్షను ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని దాని ఆధారంగా పంటలను వేయాలని సూచించారు. ఉద్యాన పంటలపైన, పామాయిల్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాలకీ చెందిన రైతులకు కూరగాయ పంటలసాగు, పామాయిల్ సాగు, ఇంకా ఇతర ఉద్యాన పంటల సాగు విధానాలు బిందుసేద్య పరికరాలు వంటి ప్రభుత్వ పథకాలపై అధికారులు, శాస్త్రవేత్తలు వివరించారు . మండల ఉద్యాన విస్తరణ అధికారి ఏ రాజశేఖర్ పామాయిల్ సాగు గురించి మాట్లాడుతూ ఒక ఎకరానికి 50 నుండి 57 మొక్కలు నాటుకోవచ్చు. పామాయిల్ సాగుకి చీడ పీడ బెడదలు ఉండదు. ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు దీర్ఘకాలం ఆదాయం పొందవచ్చు నని,నూనె గింజల పంటలో కెల్లా పామాయిల్ ఎక్కువ దిగుబడినిస్తూ, పామ్ ఆయిల్ పంట సంవత్సరానికి ఎకరానికి సుమారు రూ. 1.20 లక్ష వరకు ఆదాయం పొందవచ్చున్నారు. ఈ సమావేశంలో కెవికె శాస్త్రవేత్త నరేష్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి తిరుపతి రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు మధుకర్, ప్రత్యూష , తిరుమల, ఆయిల్ కేం కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్,అజయ్ రంజిత్ డ్రిప్ కంపెనీ డిసిఓలు ఫీల్డ్ స్టాఫ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పుట్టపాక గ్రామ సర్పంచ్ రాజబాబు, గ్రా.మాల రైతులు పాల్గొన్నారు.



## వెంకన్న భక్తులకు నిలువునా ఇక్కట్లే

-వ్యాపార కేంద్రంగా మారిన దేవాలయం

చిగురుమామిడి, ప్రభాత వార్త :






చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత వారం రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం రోజున రథోత్సవంలో భాగంగా స్వామి వారిని రథంలో ఊరేగింపుగా భక్తుల దర్శనార్థం పురవీధులలో తిప్పినారు. రథంలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. ఒక దశలో తోపులాట జరిగింది. తపులాటను కట్టడి చేసే కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేకపోవడం బాధాకరం. ఇక మొదటి నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు వ్యాపార దృక్పథంతోనే మొదలయ్యాయని మాటలు గ్రామంలో స్పష్టంగా వినిపిస్తున్నాయి. టెంకాయల వేలం టెండర్ నుండి మొదలైన వ్యాపారం, రథోత్సవం నాటికి ఇంకా పెరిగిపోయింది. మామూలుగా అయితే ఒక కొబ్బరికాయ 30 రూపాయలు కాగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒక కొబ్బరికాయ కొనాలంటే 40 రూపాయలు చెల్లించాల్సిందే లేదంటే మరొక పది రూపాయలు కలిపి 50 రూపాయలు కూడా పెట్టాల్సిందే. ఇక ఆలయంలోని స్వామివారిని దర్శించుకోవాలంటే టెంకాయ టోకెన్, అర్చన టోకెన్ తీసుకోవాల్సిందే. కొబ్బరికాయలు కొట్టే స్థలంలో కూడా భక్తులు కొట్టిన కాయలో సగం కొబ్బరికాయను తీసుకోవడానికి సిబ్బంది సిద్ధంగా ఉండడం విస్మయానికి గురిచేసింది. కనీసం పూర్తి స్థాయిలో ఆలయంలో త్రాగు నీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదని భక్తులు అసహనానికి గురైనట్లు తెలిసింది. వ్యాపార కోణాన్ని సక్రమంగా పాటించిన ఆలయ కమిటీ భక్తులకు సేవల్ని అందించడంలో మాత్రం విఫలం మయ్యారనేది నిజం. నడిరోడ్డు మీదే దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ ఇబ్బందితో భక్తులు ఇక్కట్లు పడ్డారు. దిన దిన అభివృద్ధి చెందుతున్న ఈ ఆలయం భక్తులకు కనీస సౌకర్యాలు అందించడంలో ప్రతి సంవత్సరం విఫలమవుతున్నారనే వాస్తవాలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు మమా అనిపించి, ఏదో మొక్కుబడిగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారనే మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

# ధర్మపురి వార్త





## మోడల్ స్కూల్స్‌లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

పెగడపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైందని ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెగడపల్లి టీజీ మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎసిఈ గ్రూపుల్లో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## ఆపదలో అండగా.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి చేయూత

-రూ.5 వేలు నగదు అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఎన్నారై అంబోజ వెంకటేష్ అండగా నిలిచాడు. ఇటీవల వేములవాడ నందిగామను వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కుటుంబ పెద్దలు కోల్పోయిన ఆ కుటుంబానికి సుద్దాల గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై అంబోజ వెంకటేష్ రూ.5 వేలు నగదును మృతుని భార్య రేణుకకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణుకకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఇక్కడ ఉప సర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, నాయకులు ఎం. శ్రీనివాస్, మాసం సుమన్, మాసం బాబు, మాసం సందీప్, కారోబార్ వెంకటేష్ లు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన అన్నాడి వినోద అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు, మనోహర్ రెడ్డి వెంట నాయకులు కిషన్ రెడ్డి,ఆదిరెడ్డి,ప్రవీణ్ , రాజు ,ఆదిరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## ధర్మపురిలో ఇసుక డంపుల సీజ్

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి పట్టణంలోని గోదావరి తీరాన కొన్ని రోజుల నుండి నిల్వ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 3 వేల ట్రిప్పులు ఉన్న ఇసుక డంపులను స్వాధీన పరుచుకున్నారు. అక్రమంగా ఇసుకను డంప్ చేసిన, తరలించిన వారిపై చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరించారు.

## ప్రతి కార్మికుడు లేబర్ కార్డు పొందాలి

జిల్లా కార్మిక అధికారి సూచనలు

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఈరోజు నిర్వహించిన,ప్రజా పాలనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వల, ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి,జగిత్యాల జిల్లా కార్మిక అధికారి ఏ ఎల్ ఓ కదం అనిల్, మాట్లాడుతూ కార్మికులకు మేడే సందర్భంగా కార్మిక హక్కుల గురించి లేబర్ కార్డు యొక్క ఉపయోగాల గురించి భవన నిర్మాణ కార్మికుల మరియు ఉపాధి హామీ కార్మికులు ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు (లేదా కార్మిక గుర్తింపు కార్డు) పొందడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులు నేరుగా పొందవచ్చు. కార్యక్రమంలో ఎండపల్లి మండల బిజెపి మండల కార్మిక విభాగం అధ్యక్షుడు సిగిరి ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్ కళావతి, బిఆర్ఎస్ నాయకులు గౌరీ చిరంజీవి, దాసరి మల్లేష్, భవన కార్మికులు, ఉపాధి కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వడ్ల కొనుగోలు పైన ప్రభుత్వానికి ముందు చూపు లేదు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్-ప్రభాతవార్త:

వడ్ల కొనుగోలు పైన ప్రభుత్వానికి ముందు చూపు లేదని బిఆరెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం కేంద్రం,బట్టపల్లి పోతారం గ్రామాలలో వడ్ల కేంద్రాలను మాజీ మంత్రి బిఆరెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మంగళవారం పరిశీలించారు అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు అ తర్వాత జీవన్ రెడ్డి మాట్లాడుతూ...నెలరోజుల నుండి వడ్ల కేంద్రాలలో వడ్లు అలాగే ఉంటున్నాయన్నారు ఇప్పటికి తూకం మొదలు కాలేదు అమాలి లేరన్నారు వడ్ల కొనుగోలు పైన ప్రభుత్వానికి ముందు చూపు లేదన్నారు మ్యాచర్ 16 ఉన్నప్పుడు తూకం వేసిన అది ఆన్లోడ్ అయ్యే సమయానికి 12 , 10 మ్యాచర్ ఉంటుందన్నారు ధాన్యం బరువు తగ్గిపోవడం వలన రైతు నష్టపోతున్నారు అని అన్నారు ఆ నష్టం రైతు పైన వేయకుండా ప్రభుత్వం భరించాలన్నారు కొనుగోలు కేంద్రంలో తూకం వేసినప్పుడు ఉన్న బరువుతోనే వారికి చెల్లించాలన్నారు అమాలి ఇబ్బంది లేకుండ వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారుఈ కార్యక్రమం లో కొండ్ర రాంచంద్రా రెడ్డి , కొక్కు గంగన్న,బేర మహేష్, సాగి సత్యం రావ్,ప్రేమనందం తదితరులు పాల్గొన్నారు



## ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన

ధర్మపురి,ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పట్టణంలో మంగళవారం ఉద్యాన, పంటల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రైతులకు ఉద్యాన పంటలు,ఆయిల్ పామ్ సాగు గురించి ఉద్యాన శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు సంప్రదాయ పంటలతో పాటు అధిక ఆదాయం లభించే ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వం ద్వారా లభించే ప్రయోజనాలు తదితర అంశాలపై ఉద్యాన శాఖ అధికారిని అర్చన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మాజీ ఎంపీపీ సొల్ల భీమయ్య, పొలాస శాస్త్రవేత్త స్వాతి, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఏవోలు,ఏఈవోలు, వివిధ మండలాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త



సంకష్టహర చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో మంగళవారం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకున్న భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి,శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం మర్రి మద్ది గ్రామంలో ఒకటవ వార్డ్ లో నీటి సమస్యను పరిష్కరించినట్లు సర్పంచ్ స్వాతి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అవార్డులో బోరు వేయించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తాగు నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో, పంచాయతీ నిధులతో బోరు వేయించడం జరిగిందన్నారు.కార్యదర్శి విజయ్, రమేష్, కుమ్మరిదిలీప్, వేణు, శ్రీ నివాస్, భాస్కర్, శేఖర్, మహేందర్ కాలనీవాసులు ఉన్నారు.

## రూ.కోటితో 17 ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు

**⊙ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:






ప్రధానమంత్రి నరేంద్రమోదీ “ఫిట్ ఇండియా' నినాదాన్ని పురస్కరించుకుని కరీంనగర్ ప్రజలకు ఓపెన్ జిమ్ లు అందుబాటులోకి వచ్చాయి. దాదాపు కోటి రూపాయల వ్యయంతో 17 డివిజన్లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటవుతున్నాయి. నాల్కో సంస్థ అందిస్తున్న సీఎస్సార్ నిధుల సహకారంతో మలయప్ప ఫౌండేషన్ నిర్వాహకులు ఈ ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం నగరంలోని కిసాన్ నగర్ అంబేద్కర్ యూత్ క్లబ్ సమీపంలో, దుర్శేడులో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్ లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయా ఓపెన్ జిమ్ లను కేంద్ర మంత్రి ప్రారంభించారు. కేంద్ర మంత్రి సహకారంతో పూర్తిగా ప్రైవేట్ సంస్థలు అందిస్తున్న సీఎస్సార్ నిధులతోనే ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు మలయప్ప ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ గడ్డం అరుంజయ్, గడ్డం అనూష తెలిపారు. నిత్యం ఉరుకులు పరుగులతో ఉద్యోగాల్లో బిజీగా ఉంటూ శారీరక ఫిట్ నెస్ ను కోల్పోతున్న వారికి ఈ ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కరీంనగరలో మొత్తం 17 డివిజన్లలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కరీంనగర్ ప్రజలంతా ఈ ఓపెన్ జిమ్ లను ఉపయోగించుకుని శారీరక ధ్రుఢత్వాన్ని పెంచుకోవాలని బండి సంజయ్ సూచించారు. అంతకుముందు బండి సంజయ్ కుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆరేళ్లుగా వందల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చెప్పారు.ఈ సారి సైతం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిధులు మంజూరయ్యాయని,వాటితో సీసీ రోడ్లతోపాటు ఇతర అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.

# వరిగడ్డి ముడి సరుకు ద్వారా గ్యాస్ ఉత్పత్తి

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- గంభీరావుపేటలో కాంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంటు కు భూమి పూజ
- భూమి పూజలో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



గంభీరావుపేట, ప్రభాతవార్త:



వరి గడ్డి ముడి సరుకు ద్వారా గ్యాస్ ఉత్పత్తి చేయడంతో పాటు ఆ గ్యాస్ ద్వారా రైతులకు ఆదాయం సమకూరుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గ్రీన్ ఎనర్జీ కోసం ప్రపంచమంతా ఆలోచన చేస్తుందన్నారు. మంగళవారము రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం తోటలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్ కు మంత్రులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల కు జాతీయ హోదా కల్పించాలన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారము తెలంగాణలోని ఒక్క ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరారు.ఎక్కువకాలం రైతులకు ఆదాయం సమకూరే విధంగా బయోగ్యాస్ ప్లాంటును ప్రారంభించడం జరిగిందన్నారు. ఎండిపోయిన వ్యర్థాలను కాల్చడం మూలంగా పర్యావరణానికి హాని కలిగే ప్రమాదం ఉందన్నారు. మనం సమాజానికి ఏ రకంగా ఆహారాన్ని అందిస్తున్నామొ అదే రకంగా కాలుష్యం లేని ప్రకృతిని అందించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతుందన్నారు. పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని వీటి కోసం ప్రభుత్వం కూడా సహకార అందిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించి, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేశాక కేంద్రం కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. ప్రకటించిన ఎమ్మెస్పీ ప్రకారం కేంద్రం కొనుగోలు చేయడంలో వెనకడుగు వేయొద్దని కోరారు. కేంద్రము ఓ పక్క ఎమ్మెల్పీ ప్రకటిస్తూనే మరోపక్క కొనుగోలు చేయకపోవడం రైతులను మోసం చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించలేదని పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు.మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా గ్యాస్ ధరలు పెంపు జరుగుతున్నాయని రేపో మాపో పెట్రోల్ ధరలు కూడా పెరగవచ్చు అన్నారు. నియోజకవర్గ ప్రాంత వాసులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చిన్న సమస్య రాగానే బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ముసలి కన్నీరు కారుస్తున్నాయని ఎద్దేవ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బయోగ్యాస్ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పెట్రోల్ డీజిల్ కొరత అధిగమించడానికి గ్యాస్ సిఎన్జి ఎలక్ట్రిక్ లాంటి ఇలాంటి ఉపయోగాలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే అన్ని విధాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతాంగానికి ప్రత్యామ్నాయంగా ఆదాయం వచ్చే విధంగా ఇక్కడ గ్యాస్ ప్లాంట్ కు నాంది పలకడం శుభ సూచికమన్నారు. అనంతరం సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గం లోని 11 ప్రాంతాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కె.వి సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్ మల్లు గారి పద్మ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు లతోపాటు జిల్లా వివిధ మండలాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## నేడు మంథనిలో
## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

**మంథని ప్రభాతవార్త :**మంథని పట్టణంలో బుధవారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ సమావేశంలో పాల్గొననున్నారు. బుధవారంఉదయం 9 గంటలకు మంథని పెద్దపల్లి రోడ్డు వద్ద నూతనంగా టాస్క్ సెంటర్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ఉదయం 9:30 నిమిషాలకు రూ.7కోట్ల 30 లక్షలతో నిర్మించబోతున్న గార్మెంటరీ యూనిట్ కు ఆయన గంగాపురి వద్ద శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10 గంటలకు మంథని గంగాపురి లోనిఆర్ఆర్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంథని నియోజకవర్గానికి సంబంధించిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొననున్నారు ఈ కార్యక్రమంలో కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్, మలహర్రావు, పలిమెలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేయనున్నారు.

## రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వరి ధాన్యం కొనుగోలు చేసే వెను వెంటనే తరలించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుమంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం యాసంగి (రబీ) 202526 వరిధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్ ) చేతన్ నితిన్ తో కలిసి పాల్గొన్నారు...ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూతెలంగాణ రైతులు ప్రభుత్వంపై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకం నిలబడితే బాధ్యత సంబంధిత అధికారులు అందరిపై ఉన్నదని అందుకు అనుగుణంగా రైస్ మిల్లర్లు, సొసైటీ సీఈవోలు, ప్యాక్స్ చైర్మన్లు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అందరు సమన్వయంతో సకాలంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి యాసంగి (రబీ) 2025 26 విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జగిత్యాల జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గోడౌన్లలో స్టాక్ ఉన్నదని ఆ విషయం గమనించి సంబంధిత అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సీజన్ కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సర సమస్యలను అనుభవంగా తీసుకుని ఈ సంవత్సరం విజయవంతంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెహికల్ ట్రాకింగ్ మరియు ఇతర నూతన నిబంధనల వల్ల ఈ సంవత్సరం కొనుగోళ్లు కాస్త ఆలస్యం అయినది అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో దాదాపు 440 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గ స్థాయి ఐకెపి, పిఎసిఎస్, డీసీఎంఎస్ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోళ్లలో జాప్యంకు గల కారణాలను నిర్వాహకులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గన్నీల కొరత లేదని, ప్రస్తుతానికి 60 వేల కృపాసిటీ స్టోరేజ్ ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత కార్మికులకు సంబంధించిన 38 గోడౌన్లను ఇవ్వాలని సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు.

## ఇంధన కొరత - రైతులకు తీవ్ర ఇబ్బందులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:




వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామంలో ఉన్న హిందుస్తాన్ పెట్రోలియం (హెచ్‌పి) పెట్రోల్ బంక్ మరియు ఈసర్ బంక్‌లలో గత నెలరోజులుగా పెట్రోల్, డీజిల్ అందుబాటులో లేకపోవడంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో రెండు బంక్‌లు ఉన్నప్పటికీ ఇంధనం లభించకపోవడంతో వాహనాల నిర్వహణ కష్టసాధ్యంగా మారింది.ప్రస్తుతం వరి కోతల సమయం కావడంతో ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, త్రెషర్లు, నీటిపారుదల మోటార్లు నడపడానికి డీజిల్ అత్యవసరం. ఇంధనం లేక రైతులు తమ పంట కోత పనులను సకాలంలో పూర్తి చేయలేక ఆందోళన చెందుతున్నారు. సమీప పట్టణాలకు వెళ్లి ఇంధనం తెచ్చుకోవాల్సి రావడం వల్ల సమయం, అదనపు ఖర్చు పెరుగుతోందని రైతులు వాపోతున్నారు. కూలీలకు పనులు ఆగిపోవడంతో వారి ఉపాధి కూడా ప్రభావితమవుతోంది.ఇంధనం లేక అంబులెన్స్‌లు, ఆటోలు, బైక్‌లు, సరకు రవాణా వాహనాలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. పాలు, కూరగాయలు, ధాన్యం వంటి నిత్యావసర సరుకుల రవాణా ఆలస్యం అవుతోందని వ్యాపారులు చెబుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు రోజువారీ ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్నారు.నెలరోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సమస్యకు పరిష్కారం కనిపించకపోవడంతో గ్రామస్తుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇంధన సరఫరా ఎందుకు నిలిచిపోయిందనే విషయంపై స్పష్టత లేకపోవడం ప్రజల్లో ఆందోళనకు కారణమైంది.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ జంకె మధు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల పంట కోత కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు, ఇంధన సంస్థలు తక్షణమే స్పందించి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

# వైభవంగా అంగారక చతుర్థి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



అంగారక సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని మంగళవారం గణపతి దేవాలయం భక్తులతో పండుగ వాతావరణం నెలకొంది. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయష్కారం. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది ఏడాదిలో ఒకసారి మంగళవారం వచ్చే చతుర్థి ని అంగారక అంటారు. ఈ రోజున రాత్రి 9 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయష్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలి

రామగిరి ప్రభాతవార్త

మండలంలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలి అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి మండల గణాంక అధికారి వడ్డేపల్లి సంతోష్ కోరారు. ఈనెల 10వ తేదీ లోపల ప్రతి ఒక్కరూ తమ తమ స్వీయ గణన తమ మొబైల్ ద్వారా కానీ లాప్టాప్ ద్వారా గాని చేసుకోవాలని కోరారు. వెబ్సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవాలి అని అని కోరారు. ఈనెల 10వ తేదీ లోపల స్వయంగా స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ నుండి గణాంకం చేసేవారు ఇంటింటికి తిరిగి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. స్వీయ గణన చేసుకున్న వారు వారికి ఒక నంబర్ కేటాయించడం జరుగుతుందని ఆ యొక్క నంబర్ను గణాంక ల కొరకు వచ్చే అధికారులకు చెప్పాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# జిల్లా నాయకులకు ఘనంగా సన్మానం

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటనరీ కాలనీ లో మంగళవారం ఇటీవల పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో చోటు లభించిన తోట చంద్రయ్య పటేల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా గాండ్ల మోహన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బుద్ధర్తి బుచ్చన్న పటేల్ ను కమాన్పూర్ ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు మరియు డైరెక్టర్స్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్స్ ప్రవీణ్ నాయక్, సిద్ధం మురళి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ, అవినాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచామృతాలతో నిష్టగా జలాధివాసం

గార్ల, మే 5, ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని పుట్టకోట శ్రీకోదండ రామచంద్రస్వామి దేవాలయం నందు ద్వారా పాలకులు, గరుడ అళ్వారులు, బలిపీఠ, శిఖర కలశాల ప్రతిష్ట, నవగ్రహ పునప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంగళవారం ఉదయం 8గంటలకు ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు, వేద పండితులు చల్లా రామశాస్త్రీ బృందం వేదమంత్రోత్స రణాలు, సన్నాయి మేళతాళాల నడుమ జలాధివాసం నిర్వహించారు. ఉదయం 9గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు పుష్పాదివాసం, పూలు పండ్లు, దాన్యాలతో వేదపండితులు భక్తితో నిష్టగా ధాన్యాదివాసం నిర్వహించారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత కోట రవీందర్ రెడ్డికి ఘన సన్మానం

శ్రమకు దక్కిన గౌరవం ఐఎన్టీయూసీ శ్రేణులు

రామగిరి ప్రభాతవార్త




కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మే 1న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ నుండి శ్రమ శక్తి అవార్డు అందుకున్న కార్మిక నాయకుడు, మాజీ సైనికుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ ఆర్ జి3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డిని సెంటినరీ కాలనీ శ్రీపాద భవన్ ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఐఎన్టీయూసీ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కుటుంబం నుండి వచ్చి యుక్త వయస్సులో 16 సంవత్సరాలు సైనికుడిగా దేశ సేవ, చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించిందని, రెండేళ్ల క్రితమే ఈ పురస్కారం అందాల్సి ఉందని, ఇప్పటికైనా అందుకోవడం శ్రమకు దక్కిన గౌరవం అని అన్నారు. ఈ ఏరియాలో కార్మిక వర్గం కోసం ఆయన చేసిన సేవకు ఈ పురస్కారం లభించడం అందరికీ ఆనందం కలిగించింది. అవార్డునందుకోవడం శ్రమకు దక్కిన గౌరవంగా ఈ ఏరియాలో కార్మిక వర్గం కోసం వారు పనిచేసి పురస్కారం అందుకోవడం అందరికీ ఆనంద సంతోషాన్ని ఇచ్చిందని, కార్మిక సేవలో వారి నిబద్ధతకు, నిస్వార్థ సేవకు ఇది సరైన గుర్తింపని ఇలాంటి మరెన్నో పురస్కారాలు రవీందర్ రెడ్డి ని వరించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, ఉయ్యాల కుమారస్వామిగౌడ్, ఎల్లంకి రామారావు, ఆర్ జి త్రీ నాయకులు నరెడ్ల శ్రీనివాసరావు, సత్రం సమ్మయ్య, కొలిపాక సారయ్య, గిరవేన కొమురయ్య యాదవ్, రామిళ్ళ మనోహర్, కే ఎన్ చారి, మందల కొమురయ్య, తోకల ప్రవీణ్ రెడ్డి, కారుపాకల సుధాకర్, ఐరెడ్డి మధు, ఎం ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట చంద్రయ్య, బుద్దార్తి బుచ్చయ్య, కాలేశ్వర దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, అవినాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన పార్టీల నేతలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల తాహసిల్దార్ విజయ్ కుమార్ 39 వ జన్మదిన సందర్భంగా మంగళవారం తాహసిల్దార్ కార్యాలయంలో పలువురు సర్పంచులు, వివిధ పార్టీల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వెల్ది గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తాహసిల్దార్ విజయ్ కుమార్ కు గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, జి పి సిబ్బంది, గ్రామ నాయకులు సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గసికంటి సంపత్, ఎనగంటి శ్రీకాంత్, బిజెపి నాయకులు శీలం కుమార్ యాదవ్, పచ్చునూరు నాగరాజ్, పలు పార్టీల నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి

నెల్లికుదురు మే 5 ప్రభాతవార్త :

తాగిన మైకంలో ఇంటి ఆవరణలో ఉన్న లెట్రిన్ గదిలో ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నైనాల గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి మాదారపు రాములు ( 55) తండ్రి ముత్తయ్య వృత్తి తాపీ మేస్త్రి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో తాగిన మైకంలో లెట్రిన్ లో ఉన్న రాడ్డుకు ఉరివేసుకొని మృతి చెందాడని మృతుని భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# మున్సిపల్ కార్పొరేషన్ పై బిఆర్ఎస్ కార్యకర్తల దాడి

వరంగల్ సిటి మే5 ప్రభాతవార్త

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంపై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేశారు. దాడి సంఘటనలో కార్పొరేషన్ లోని అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం మైనట్టు తెలిపారు. మంగళవారం రోజున వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లోకి బిఆర్ఎస్ కార్యకర్తలు చొరబడి దాడి కి పాల్పడినట్టు వివరించారు. దాని కి గల కారణం నగరంలో బిఆర్ఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సభ కు కేటిఆర్ వస్తుందన్న నగరంలో ఫ్లెక్సీల తో నింపారు. దానితో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తొలగించడం తో ఆగ్రహానికి గురైన బిఆర్ఎస్ కార్యకర్తలు కార్పొరేషన్ పై దాడికి పాల్పడ్డారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి పై నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే బిఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించి, సభను భగ్నం చేయడానికి పూనుకున్నారని అన్నారు. దానిలో భాగంగా ఫ్లెక్సీలు తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో సభ ను అడ్డుకోలేరని వెల్లడించారు. కాగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని సంఘటన ను అదుపులోకి తీసుకున్నారు.

# ఉపాధి హామీ వేతనదారులు అధిక సంఖ్యలో హాజరవ్వాలి

## ఈ జీ ఎస్ ఏపిఓ చంద్రకాంత్, ఏపిఎం ఈశ్వర్ లు

గీసుగొండ ప్రభాతవార్త.

ఈ రోజు ప్రగతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన వివో అధ్యక్షుల సమావేశానికి ఈ జి ఎస్ ఏ పీ ఓ చంద్రకాంత్, ఏపిఎం ఈశ్వర్ హాజరయి, ఉపాధి హామీ పనులకు వేతన దారులు ఎక్కువ సంఖ్య లో హాజరయ్యే విధంగా ప్రతి వివో లీడర్ వారి గ్రూప్ లలో సభ్యులను మొబైలైజ్ చేయాలనీ అన్నారు. మహిళా సంఘాలు అన్ని ఉపాధి హామీ సిబ్బంది కి సహకరించి ప్రతి గ్రామ పంచాయితీలో (100) మంది పైగా వేతన దారులకు పనులు కల్పించేలా చూడాలని కోరటం జరిగింది. ఉపాధి హామీ పథకం లో పని చేస్తేనే వ్యక్తిగత పనులైన షెడ్స్, హార్టికల్చర్, ఇంకుడు గుంతలు, భూమి అభివృద్ధి పనులు వస్తాయని తెలపటం జరిగింది. అలాగే ప్రతి (40) మంది వేతన దారులకు ఒక వర్కింగ్ మేట్ ను నియమించుకోవాలని 50!! మహిళలు అందులో మెట్లుగా ఉండాలని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామ పంచాయితీ సర్పంచ్, కార్యదర్శి, ఎఫ్ ఏ లు అందరూ కలిసి కట్టుగా వేతన దారుల సంఖ్య పెంచుటలో సహలరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు , కార్యదర్శి, కోశాధికారి రాధిక, శారదా, శిల్ప, సి సి లు సురేష్, నర్సయ్య, శ్రీలత వివిధ గ్రామాల వివో ప్రతినిధులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కట్ట నిర్మాణంలో నాణ్యత పాటించాలి

## సిపిఎం మండల కార్యదర్శి సైదులు

నెల్లికుదురు మే 5 ప్రభాతవార్త :

చెరువు కట్ట పునర్నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ఇరిగేషన్ ఏఈ సుష్మ ను కోరారు మంగళవారం మండలంలోని మునగలవీడు గ్రామం లోని నడిమి చెరువు కట్ట మరమ్మతు పనులను ఏఈ పరిశీలించారు ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మతు పనులలో భాగంగా కట్ట వెడల్పు చేయాలని చెరువు కింద చిన్న సన్నకారు రైతులు చాలామంది ఉన్నారని కట్టమీదుగా గ్రామానికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించుకునే విధంగా మరమ్మతులు చేయాలని కోరారు ఈ సందర్భంగా ఆయన వెంట గ్రామస్తులు ఇసంపెల్లి వెంకన్న, రాములు, ముత్తయ్య, ఎల్లయ్య, నరసయ్య తదితరులున్నారు

# మున్నూరు కాపు గ్రామ కమిటీ ఎన్నిక

నరసింహుల పేట మే 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం మున్నూరు కాపు గ్రామ కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా వేల్పుల వెంకట్రామ్ నరసయ్య కార్యదర్శిగా కల్లెడ మధు కోశాధికారిగా నరసయ్య కార్యవర్గ సభ్యుడిగా ఆకుతోట రఘుపతి కర్ల నాగన్న పొన్నం శ్రీకాంత్ బండి రమేష్ గోపి చంద్రయ్య వెంకన్న ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎంపిక కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలియజేస్తూ మున్నూరు కాపు సంఘం సమస్యల పరిష్కార సాధన కోసం నిరంతరం నూతన పాలకవర్గం కుల బంధువుల సహకారంతో సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.